మానేరు
# జనత ®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

02.03.2025
ఆదివారం Saturday

సంపుటి (Volume): 09
సంచిక (Issue) : 319

పేజీలు : 8
Pages : 8

Published from : Karimnagar

## కివీస్‌తో పోరు.. ఆ ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకొనేనా?



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



03

## సీఎంది బ్లాక్‌మెయిల్ పాలిటిక్స్

హామీలు అమలు చేయలేక విమర్శలు

సీఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



# ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపండి

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ రవాణాను అడ్డుకోండి

- అలా చేస్తేనే ప్రభుత్వ ఆదాయం పెంచగలుగుతాం
- వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక ఇవ్వాలి
- ప్రభుత్వ పనులకు టీజీఎండీసీ నుంచి పంపాలి
- గనుల శాఖపై ఐసీసీసీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, జనతా న్యూస్:** ఇసుక, ఖనిజాల అక్రమ తవ్వకాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే పనులకు రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ నుంచే ఇసుక సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ఖనిజాభివృద్ధి శాఖపై నిర్వహించిన సమీక్షలో సీఎం మాట్లాడారు. 'నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలి. సరైన ధరలకు సరఫరా చేస్తే అక్రమాలకు ఆస్కారం ఉండదు. హైదరాబాద్ నగరానికి మూడు వైపులా స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేయాలి. క్వారీలకు జరిమానాలపై విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మైనర్ ఖనిజాల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలి' అని సీఎం ఆదేశించారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా సీఎం

మిగతా 2 లో



## బీజేపీకి కులగణనపై మాట్లాడే హక్కే లేదు

- రీసర్వేలో పెద్దగా స్పందన రాలేదన్న మంత్రి పొన్నం



02



04

## మల్టీప్లెక్స్‌లకు ఊరట

16ఏళ్లలోపు పిల్లలకు అనుమతి


తదుపరి విచారణ 17కు విచారణ



## మల్లన్న సస్పెండ్

- పార్టీ నియమాలు పాటించనందుకు చేసిన కాంగ్రెస్
- ఆదేశాలు జారీ చేసిన కమిటీ ఛైర్మన్ చిన్నారెడ్డి

.. 2లో



03

## రిజర్వేషన్ ఎక్కువగా మాలలే అనుభవించారు

- మందకృష్ణమాదిగ

## మహిళా సంక్షేమ విధానాలపై అధ్యయన కమిటీ

- మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



02

## మహిళలకు, నిరుద్యోగులకు భారీ గుడ్ న్యూస్

- 8న నాలుగు కొత్త పథకాలు ప్రారంభం
- 14 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్
- పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మంది మహిళలతో సభ

02



## నాకు మంత్రి పదవి ఇవ్వండి

- కేబినెట్‌లో అవకాశం కల్పించండి
- రంగారెడ్డి జిల్లాకు అన్యాయం మాత్రం చేయొద్దు
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

04



02

## టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలు

- ఘటనాస్థలికి చేరుకున్న ఉ స్కానియా ఫోరెన్సిక్ వైద్యులు

# అజేయశక్తిగా భారత్

- కుంభమేళాతో నైపుణ్యాన్ని చాటాం
- ఎన్‌ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025లో ప్రధానమంత్రి మోడీ

**న్యూఢిల్లీ, జనతా న్యూస్:** ఇన్నేళ్లు శ్రామిక శక్తిగా పేరుపొందిన భారతదేశం ప్రస్తుతం ప్రపంచ శక్తిగా రూపొందుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇటీవల పెద్దఎత్తున మహాకుంభమేళా నిర్వహించి నిర్వహణా నైపుణ్యాన్ని చాటుకుందని, రోజుకో రికార్డును భారతదేశం సృష్టిస్తోందని చెప్పారు. భారతదేశ నిర్వహణా నైపుణ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని ప్రపంచం మొత్తం ఆసక్తిగా గమనిస్తోందని అన్నారు. దేశ రాజధానిలో శనివారం నిర్వహించిన ఎన్‌ఎక్స్‌టీ కాంక్లేవ్ 2025 లో ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారత్ గురించి

మిగతా 2 లో



## త్వరలో ఉప ఎన్నికలు తప్పవు

- మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు
- రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయి
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు

03



# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెండ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 1 :** కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేశారు. ఈమేరకు ఆ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడమే కాకుండా బీసీ కులగణన ప్రతులు చించడంపై ఆ పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ మల్లన్నకు ఫిబ్రవరి 5న షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరినా.. మల్లన్న నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు మల్లన్నను సస్పెండ్ చేస్తున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదన్నారు. మల్లన్నను ఎన్నో సార్లు హెచ్చరించినా మార్పు రాలేదన్నారు. బీసీ కులగణన ప్రతులు చించడంపై ఏఐసీసీ సీరియస్ అయిందన్నారు. మల్లన్న చేసిన వాఖ్యలు చాల తప్పు అని ఆయన పేర్కొన్నారు.

## ఏఐసీసీ నిర్ణయం మేరకే సస్పెండ్ : టీపీసీసీ చీఫ్

కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌పై టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. తీన్మార్ మల్లన్న విషయంలో ఏఐసీసీ నిర్ణయం తీసుకుందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనే తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా వ్యవహరించేవారికి ఇది ఒక హెచ్చరిక అని ఆయన తెలిపారు. భవిష్యత్‌లో ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఆ పార్టీ వేటు వేసిన సంగతి తెలిసిందే. తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఫిబ్రవరి 5న తీన్మార్ మల్లన్నకు కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. పార్టీ వ్యతిరేక చర్యలపై మల్లన్నను కమిటీ వివరణ కోరింది. ఫిబ్రవరి 12వ తేదీలోపు వివరణ ఇవ్వాలని మల్లన్నకు కమిటీ గడువు ఇచ్చింది. వివరణ ఇవ్వకపోవడంతో తీన్మార్ మల్లన్నపై కాంగ్రెస్ పార్టీ వేటు వేసింది.

# హైకోర్టులో మల్టీప్లెక్స్‌లకు ఊరట

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** మల్టీప్లెక్స్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. 16 సంవత్సరాలలోపు చిన్నారులను అన్ని షోలకు అనుమతించాలని ఆదేశించింది. జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అయితే ప్రీమియర్, బెనిఫిట్ స్పెషల్ షోలకు మాత్రం పిల్లల అనుమతికి హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఈ నెల17కు హైకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. కాగా.. జనవరి 21న 16 ఏళ్ల లోపు పిల్లలు మల్టీప్లెక్స్ థియేటర్‌కు వెళ్లే విషయంపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సమయాబావం లేకపోవడంతో పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన హైకోర్టు పలు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. రాత్రి 11 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు 16 సంవత్సరాల లోపు చిన్నారులు వెళ్లకూడదు అని ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై అన్ని వర్గాల అభిప్రాయాలను సేకరించాలని హైకోర్టు ధర్మాసనం కోరింది. అయితే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై మల్టీప్లెక్స్ యాజమాన్యం పోరాడుతోంది. బెనిఫిట్ షో, స్పెషల్ షోలకు అనుమతులు ఇవ్వకపోయినప్పటికీ తాజాగా 16 ఏళ్లలోపు చిన్నారులను అనుమతించే విషయంలో ఉత్తర్వులను హైకోర్టు సవరణ చేసింది. 16 ఏళ్ల చిన్నారులు థియేటర్‌లోకి వెళ్లే విషయంలో నిబంధనలు విధిస్తే.. సినిమా వసూళ్లపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఫ్యామిలీ ఆడియన్స్ సినిమాకు వెళ్లే సమయంలో కుటుంబం మొత్తం వెళ్తుంటారు. ఈ క్రమంలో నిబంధనలు ఉంటే ఫ్యామిలీ వెళ్లే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో ఇతర వర్గాల అభిప్రాయాల సే కరించి కోర్టుకు సమర్పించడంతో న్యాయస్థానం జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. అలాగే స్పెషల్ షోలు, బెనిఫిట్ షోలకు ఎట్టిపరిస్థితిల్లో పర్మిషన్ ఇవ్వబోమని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే తేల్చిచెప్పిన విషయం తెలిసిందే. ఇదే అంశాన్ని కూడా హైకోర్టు ప్రస్తావిస్తూ తదుపరి విచారణను ఈనెల 17కు వాయిదా వేసింది.

# నాకు మంత్రి పదవి ఇవ్వండి

**హైదరాబాద్, మార్చి 1 :** కేబినెట్ విస్తరణ ఎప్పుడు జరిగినా రంగారెడ్డి జిల్లాకు అవకాశం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర జనాభాలో సగం జనాభా.. రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లోనే ఉన్నారని తెలిపారు. సగం జనాభా ఉన్న చోట ఒక్క మంత్రి కూడా లేదన్నారు. గెలిచిన వాళ్లలో తాను ఒక్కడినే ఉన్నట్లు చెప్పారు. తనకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలని పేర్కొన్నారు. సామాజిక వర్గాలకు న్యాయం జరగడం లేదు అనుకుంటే.. తన స్థానంలో ఎవరిని గెలిపించమంటే వాళ్లను గెలిపిస్తానని ప్రకటించారు. గతంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు కనీసం ఆరుగురు మంత్రులు ఉండేవాళ్లు అని గుర్తుచేశారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని స్థానిక నేతలకు మంత్రి పదవి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇక పార్టీలోకి ఎవరొచ్చినా గౌరవం ఇవ్వాలి.. కానీ పదవులు ఇవ్వొద్దు అని కోరారు. కొత్తగా చేరిన వాళ్లను మంత్రులుగా తీసుకోవద్దని తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని పక్కన పెట్టడం సరైంది కాదని హితవు పలికారు. కనీసం పదేండ్లు కష్టపడ్డ వారికి పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రంగారెడ్డి జిల్లా అభివృద్ధి కోసం అవసరమైతే రాజీనామా చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర జనాభాలో అధికంగా ఉన్న రంగారెడ్డి జిల్లాకు మంత్రి పదవి ఉండాలని చెప్పారు. సామాజిక సమీకరణాలు అడ్డొస్తే తాను రాజీనామా చేసి.. ఎవరినైనా గెలిపిస్తానన్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేయొద్దని కోరారు. పార్టీలోకి ఎవరైనా వస్తే గౌరవం ఇవ్వాలని.. పదవులు కాదన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఔట్ పోస్ట్ ఏర్పాటు

**హైదరాబాద్, మార్చి 1:** శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఔట్ పోస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సీపీ అవినాష్ మహంతి, ఎయిర్‌పోర్ట్ సీఈఓ ప్రదీప్ ఫనికర్, సీఐఎస్ఎఫ్‌డీజి మొహంక్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ.. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధిలోని ప్రయాణికుల కోసం నూతనంగా శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్.. శంషాబాద్ గ్రామంలో ఉండడంతో ఎయిర్‌పోర్ట్ ప్రయాణికులు ఫిర్యాదు చేయడానికి ఇబ్బందిగా మారిందని.. జీఎంఆర్ వారి సహకారంతో నూతన ఔట్ పోస్ట్ ప్రారంభించినట్లు సీపీ అవినాష్ మహంతి తెలిపారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కూడా జనాభా పెరిగిందని వారికోసం శంషాబాద్ గ్రామంలో ఉన్న శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ పనిచేస్తుందని.. కేవలం ఎయిర్ పోర్ట్ ప్రయాణికుల కోసం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ ఔట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని సీపీ తెలిపారు.

# అక్రమార్కులపై ఉక్కుపాదం మోపండి

మొదటి పేజీ తరువాయి




మాట్లాడుతూ.. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. తొలుత గత నెల రోజులుగా తీసుకున్న చర్యలతో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడిన విధానాన్ని, పెరిగిన ఆదాయాన్ని అధికారులు సీఎంకు వివరించారు. ఇసుక రీచ్‌ల్లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాపై అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలన్నారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాకల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# మహిళా సంక్షేమ విధానాలపై అధ్యయన కమిటీ



**హైదరాబాద్, మార్చి 1 :** మహిళా సాధికారత కోసం కొత్త కార్యక్రమాలు, ఇతర రాష్ట్రాల మహిళా సంక్షేమ విధానాల అధ్యయనం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చే యాలని ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడిం చారు. మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్స వం నిర్వహణపై సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మహిళాభ్యున్నతి పథకాల అమలు పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల ప్రగతి వివరా లను పరిశీలించారు. మహిళా సాధికారత కోసం కొత్త కార్యక్రమాలు, ఇతర రాష్ట్రాల మహిళా సంక్షేమ విధానాల అధ్యయనం కోసం ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి సీతక్క తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో సుమారు లక్ష మంది మహిళలతో సభ నిర్వహిస్తామన్నారు. ఈ సభలో ఇందిరా మహిళా శక్తి పాలసీని సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేస్తారని చెప్పారు. నారాయణపేట జిల్లా మాదిరిగా మిగతా 31 జిల్లాల్లోనూ పూర్తిగా మహిళలే పెట్రోలు బంకులు నిర్వహించేలా చమురు సంస్థలతో ఆ రోజున ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటుందని సీతక్క చెప్పారు. మహిళా దినోత్సవం నిర్వహణపై అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల కోసం 32 జిల్లాల్లో 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లను సీఎం వర్చువల్‌గా ప్రారంభిస్తారన్నారు. వడ్డీలేని రుణాల చెక్కులను సీఎం పంపిణీ చేస్తారని తెలిపారు. ఏడాది కాలంలో ప్రమాదవ శాత్తూ మరణించిన 400 మంది మహిళలకు రూ.40 కోట్ల బీమా చెక్కులను సీఎం రేవంత్ ఇవ్వనున్నట్లు సీతక్క వివరించారు. పట్టణాల్లో మహిళా సంఘాలను బలోపేతా నికి సీఎం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని.. సెర్ప్, మెప్మాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

# అజేయశక్తిగా ఎదుగుతున్న భారత్

మొదటి పేజీ తరువాయి



ప్రతిరోజూ సానుకూల సమాచారం వస్తుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తూ, భారత్‌కు రావాలని తహతహలాడుతున్నాయని చెప్పారు. ఫిబ్రవరి 26వ తేదీతో ప్రయాగ్‌రాజ్‌లో ముగిసిన మహాకుంభ్-2025 గురించి మోదీ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఒక టెంపరరీ సిటీలో నదీతీరాల వెంబడి కోట్లాది మంది ప్రజలు పవిత్రస్నానాలు చేయడంపై యావత్ ప్రపంచం ఆశ్చర్యంతో చూసిందని,మహాకుంభ మేళా నిర్వహణ భారతదేశం పాటించే నిర్వహణా నైపుణ్యాలు, ఆవిష్కరణలను ప్రపంచానికి చాటిచెప్పిందని అన్నారు. భారతదేశం గ్లోబల్ శక్తిగా ఎదుగుతున్న వైనాన్ని మోదీ వివరిస్తూ, ఏఐ సదస్సులో భారతదేశం కో-హోస్ట్‌గా వ్యవహరించిందని, భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో భారత్ కీలక భూమిక పోషించనుందని చెప్పారు. తదుపరి ఏఐ సమ్మిట్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వనుందని చెప్పారు. ఏఐ, గ్లోబల్ ఎకనామిక్ సమ్మిట్ల ద్వారా టెక్నాలజీ, ఇన్నోవేషన్, గ్లోబల్ డిఎ÷-లొమసీలో ఎదుగుతున్న శక్తిగా భారత్ కీలక పాత్ర పోషించనుందని స్పష్టం చేశారు. ÷ారతదేశం సెమికండక్టర్లు, విమాన వాహక నౌకల తయారీ వంటి వాటితో వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆటోమొబైల్ ఉత్పత్తిదారుగా కూడా మరిందని వివరించారు. భారత దేశం పాటించే యోగా, ధ్యానం వంటివి విదేశీయులు ఆచరిస్తున్నారని, మన సూపర్‌ఫుడ్ మఖానా, ఆయుష్ ఉత్పత్తులు విరివిగా వాడుతున్నారని మోదీ చెప్పారు.

# మహిళలకు, నిరుద్యోగులకు భారీ గుడ్ న్యూస్

**హైదరాబాద్, మార్చి 1:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు గుడ్ న్యూస్ అందించబోతోంది. మహిళలకు అండగా నిలిచి వారి అభివృద్ధికి బాసటగా నిలిచేందుకు పలు పథకాలను ప్రారంభించనున్నది. ఇప్పటికే మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇక ఇప్పుడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అద్భుతమైన పథకాలను ప్రారంభించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయ్యింది. తెలంగాణ ప్రభుత్వం మార్చి 8న పరేడ్ గ్రౌండ్ లో పలు పథకాలకు శ్రీకారం చుట్టనున్నది. మహిళలపై వరాలు కురిపించనున్నది. మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు ప్రారంభించనున్నది. మొదటి విడతలో 50 బస్సులకు పచ్చా జెండా ఊపి సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నారు. 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకోనున్నది. 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్ గా శంకు స్థాపన చేయనున్నారు. ధీరా మహిళా శక్తి 2025 విడుదల చేయనుంది ప్రభుత్వం. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల భర్తీకి సంబంధించి నియామక నోటిఫికేషన్ ను జారీ చేయనున్నారు.

# బీజేపీకి కులగణనపై మాట్లాడే హక్కే లేదు

### రీసర్వేలో పెద్దగా స్పందన రాలేదన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్, మార్చి 1 :** బీజేపీకి కుల గణన మీద మాట్లాడే హక్కే లేదు.. సుప్రీం కోర్టులో బీసీ కుల గణనకు వ్యతిరేకం అని బీజేపీ అఫిడవిట్ ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. తెలంగాణలో 13 రోజుల పాటు కులగణన రీ సర్వేలో కూడా ఆశించిన సంఖ్యలో కుటుంబాలు తమ వివరాలు నమోదు చేసుకోలేదు. మొదటిసారి నిర్వహించిన కుల గణన సర్వేలో 3.56 లక్షల కుటుంబాలు వివరాలు నమోదుచేసుకోకుండా మిగిలిపోయాయి. ఈ క్రమంలో ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రెండో విడత కుల గణనకు తక్కువ స్పందన వచ్చిందని తెలిపారు. ఇది మమ్మల్ని తక్కువ చేసి చూపారు అనే వాళ్లకు సమాధానమని పేర్కొన్నారు. సర్వే రిజెక్ట్ చేసిన వాళ్ళ కోసం అవకాశం ఇచ్చామని మంత్రి చెప్పారు. బీసీ మేధావులు, సంఘాలు కోరిక మేరకు మళ్ళీ అవకాశం ఇచ్చామన్నారు. మరోవైపు.. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లకు పోస్టులో దరఖాస్తు ఫారం పంపినా దరఖాస్తు చేసుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వాళ్ళు జనాభా లెక్కల్లో లేనట్టే.. సర్వేలో పాల్గొనని వాళ్లకు మాట్లాడే హక్కు లేదని దుయ్యబట్టారు. సాయంత్రం వరకు సర్వే పూర్తి వివరాలు వస్తాయన్నారు. కొందరు అధికారులు ఇండ్లలోకి రానివ్వలేదు.. వారిపై కుక్కలు కూడా వదిలారు.. వీడియోలు బయట పెడతామని పేర్కొన్నారు. బీజేపీ పొత్తున్న ఏపీలో కూడా మైనార్టీ రిజర్వేషన్ అమలులో ఉంది.. కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. త్వరలోనే 42 శాతం రిజర్వేషన్ చట్టం.. కేంద్రంలో బాధ్యత తీసుకుని బీజేపీ నేతలు సహకరించాలని తెలిపారు. 18 జిల్లాలో వంద శాతం సర్వే పూర్తి అయిందని.. సర్వేని తప్పు పట్టిన వాళ్ళు కూడా సర్వేలో పాల్గొనలేదని చెప్పారు. నమోదు చేసుకొని వారు జనాభా లెక్కల్లో లేరు.. వాళ్లకు అడిగే హక్కు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# టన్నెల్ దగ్గర కొనసాగుతున్న సహాయక చర్యలు

### ఘటనాస్థలికి చేరుకున్న ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు



**మహబూబ్‌నగర్, మార్చి 1 :** శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గరకు ఉస్మానియా ఫోరెన్సిక్ వైద్యులు చేరుకున్నారు. ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీ శ్రీధర్ చారితో పాటు ఇద్దరు ఫ్యాకల్టీ, ఇద్దరు పీజీ వైద్యులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. ఇదిలా ఉంటే టెన్నల్ దగ్గర ఇప్పటికే మృతుల బంధువులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. మృతదేహాలను గుర్తించి అధికారులు బంధువులకు అప్పగించనున్నారు.మరోవైపు ప్రమాద స్థలం వరకు లోకో ట్రాక్‌ను జైపీ కంపెనీ సిద్ధం చేస్తోంది. ప్రమాదం జరిగిన స్థలంలో 200 మీటర్ల పొడవు, 9.2 మీటర్ల ఎత్తులో బురద, మట్టి, రాళ్లు ఉన్నాయి. ఇక్కడే టీబీఎం సగ భాగం కూరుకుపోయింది. మట్టిని బయటకు తరలించేందుకు మ్యానువల్‌గా సాధ్యం కాకపోవడంతో లోకోను అక్కడి వరకు తెచ్చే ప్రయత్నం చేస్తు?న్నారు. కన్వేయర్ బెల్టు కూడా అందుబాటులోకి వచ్చింది. 12వ కిలోమీటర్ నుంచి 13.5 కిలోమీటర్ల వరకు పేరుకుపోయిన మీటరున్నర మట్టిని రెస్క్యూ టీమ్స్ ఎత్తి పోస్తున్నాయి. లోకోను 13.5 కిలోమీటరు వరకు తీసుకొచ్చి మట్టిని బయటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. కొన్నిరోజుల క్రితం ఈ టన్నెల్లో నిర్మాణ పనులు జరుగుతుండగా అనుకోని ప్రమాదం చోటుచేసుకుంది. 8 మంది లోపల చిక్కుకుపోయారు. ఈ సంఘటన ఎనిమిదో రోజుకు చేరుకుంది. కానీ ఇంకా పూర్తి స్థాయిలో రెస్క్యూ పూర్తవ్వలేదు. పనులు పూర్తి చేసేందుకు రెస్క్యూ బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయి. ప్రస్తుతం మట్టి తొలగింపు ప్రక్రియ తుదిదశకు చేరుకుంది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
ఆదివారం 2 మార్చి 2025


# త్వరలో ఉప ఎన్నికలు తప్పవు



- మంచి చెప్పడానికి రేవంత్ చేసిందేమీ లేదు
- రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయి
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వ్యాఖ్యలు

**హైదరాబాద్, మార్చి 1:** త్వరలో ఉప ఎన్నికలు వస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోమారు అన్నారు.కాంగ్రెస్ మీటింగ్ లో మూడు ఆణిముత్యాల మాటలు చెప్పారు.. మంచి మైక్‌లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలి అన్నారు.. మంచి చెప్పడానికి నువ్వు చేసిన ఒక్క మంచి పని లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన చెడు చెబితే.. చెవిలో రక్తాలు కారుతాయని అన్నారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పలువురు కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కార్తీక్ రెడ్డి అసెంబ్లీకి ఎమ్మెల్యేగా వస్తారని తెలిపారు. కేసీఆర్ దళం గులాబీ వనంలోకి వస్తున్న అందరికీ స్వాగతం అని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన ఇంచార్జి మీనాక్షి తన బ్యాగ్ మోయొద్దు అని చెప్పింది.. నీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డినే బ్యాగ్‌లు మోసి పైకి వచ్చాడని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డిని బండ బూతులు తిడుతున్నారు.. రైతు బంధు ఎవరికీ పడడం లేదు అని తిడుతున్నారని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు టింగ్ టింగ్ మని పడేవి అని చెబుతున్నారు.. అందుకే రేవంత్ రెడ్డికి టింగ్ టింగ్ అనే పదం పడదని విమర్శించారు. అందుకే టకీ టకీ మని రైతు భరోసా పడుతుంది అంటున్నాడు.. ఎక్కడ చూసినా రైతు భరోసా పడట్లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఫాం హౌస్‌లు ఎవరికీ లేవు లోకం మీద.. నాకు ఒక్కడికే ఉన్నట్లు చెబుతున్నారు.. జెన్వాడలో ఉన్న తన కోసమే హైడ్రా ఏర్పాటు చేశారని కేటీఆర్ ఆరోపించారు. మరోవైపు.. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ మండిపడ్డారు. వేగంగా కమీషన్ల కోసం పనులు స్టార్ట్ చేశారు.. ఎస్-ఎల్‌బీసీ వద్ద ఒక మంత్రి చేపలు తిందాం అంటాడు.. ఇంకో మంత్రి నీళ్లు వాటర్ కలవడం వల్ల జరిగింది అంటున్నాడు.. ఇలాంటి మంత్రులు ఉన్నారని దుయ్యబట్టారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాదానికి కారణం కేసీఆర్ అని అంటున్నారు.. అధికారం కోల్పోయి ఇన్ని నెలలు అయినా కేసీఆర్ అనే అంటున్నారని పేర్కొన్నారు. వచ్చే పంచాయతీ ఎన్నికలు అయినా.. పార్లమెంట్ ఎన్నికలు అయినా గులాబీ జెండానే ఎగురుతుందని తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ వాళ్లు వచ్చి మాయమాటలు చెబుతారు.. ఇంకోసారి అసలు మోసపోవద్దని కేటీఆర్ పేర్కొన్నారు.

# రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

- రేవంత్ రెడ్డివి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు
- హామీలు అమలు చేయలేక తనపై విమర్శలు
- అబద్ధాలు ప్రచారం చేస్తే ప్రజలను నమ్మరు
- సీఎం రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఘాటు విమర్శలు



**హైదరాబాద్, మార్చి 1:** ఇచ్చిన హామీలు అమలు చేయలేక చతికిల పడ్డ సిఎం రేవంత్ రెడ్డి తనపై పడి ఏడుస్తున్నాడని, వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని, అబద్దాలు చెప్పినంత మాత్రాన రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత తగ్గదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై.. వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలకు విరుద్ధంగా బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు.. అవగాహన, అనుభవ రాహిత్యంతో, అసహంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. తాను కేంద్ర మంత్రిగా చేసిన పనులు ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియ చేస్తున్నానని.. కేంద్ర పథకాల్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడంలో ఒక విధానం ఉంటుంది. తెలంగాణలో కేంద్రం చేపట్టిన రూ. 10లక్షల కోట్ల విలువైన పనులను ఇప్పటికే వివరించాం. నేను ఇతర కేంద్ర మంత్రులను బెదిరించానని దిగజారుడు మాటలు మాట్లాడారు. కేంద్ర పథకాలను సమర్థంగా అమలు చేయాలని సీఎంలకు ఎన్నో లేఖలు రాశాను. సీఎంలతో సంబంధం లేకుండా రాష్ట్ర అభివృద్ధిని కోరుకునే వ్యక్తిని. దేశంలో నిర్మించే 7 టెక్స్‌టైల్ పార్కుల్లో ఒకటి తెలంగాణకు తెచ్చాను. రాష్ట్రానికి ఆర్ఆర్ఆర్‌ను కేంద్రం మంజూరు చేసింది. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉంది. వాటిని పక్కన పెట్టి భాజపాపై ఆరోపణలు చేస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం లేక పోవడంతో కొన్ని అమలు చేయలేక పోయామని పేర్కొన్నారు. 14 నెలల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక తన మీద దాడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, ఆయన పైన అసంతృప్తి.. ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తుందని కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీని బ్లాక్ మెయిల్ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి మీద వ్యతిరేకత పోదని కిషన్ రెడ్డి ఆరోపించారు. రేవంత్ రెడ్డి మాట తెలంగాణ ప్రజకు నమ్మే పరిస్థితి లేదు.. తాను అంకిత భావంతో పని చేస్తున్నానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం కోసం కేసీఆర్‌కు 40 ఉత్తరాలు రాశానని.. రేవంత్ రెడ్డికి కూడా ఉత్తరాలు రాశానని అన్నారు. తెలంగాణ రేవంత్ రెడ్డి సొంత జాగీరా.. రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటామా.. అని అన్నారు. విలువలకు కట్టుబడి పని చేస్తానని.. చిన్నప్పటి నుండి సిద్ధాంతం కోసం పని చేశా.. నీ తాటాకు చప్పుళ్ళకు భయపడనని రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సూచించారు. ఇచ్చిన హామీలు అమలు చేయక తమ మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, మహిళకు 2,500 ఇవ్వలేదు? రైతు భరోసా లేదని పేర్కొన్నారు. లక్ష 66 వేల కోట్లకు పైగా నిధులు మంజూరు చేయాలని రేవంత్ రెడ్డి తనకు రాసిన ఉత్తరంలో పేర్కొన్నారని కిషన్ రెడ్డి తెలిపారు. తమను అడుగుతున్న ప్రాజెక్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎంత బడ్జెట్ కేటాయింపు చేసింది..సీనియర్ అధికారులు నవ్వుకుంటున్నారని అన్నారు. ఇంత టైమ్‌లో కేంద్ర ప్రభుత్వం ఇన్ని నిధులు ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వలేదని అన్నారు. రెండున్నర నెలలలో ప్రాజెక్టులు అన్నీ మంజూరు అవుతాయా అని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్డు కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్ట్? భూ సేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖలు రాశామని కిషన్ రెడ్డి తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేవలం వంద కోట్ల రివాల్వింగ్ ఫండ్ పెట్టిందని పేర్కొన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే మెట్రో రెండో దశ సంబంధించిన కేంద్రానికి పంపించారు.. రేవంత్ రెడ్డి మెట్రోను ఆపాలని కేంద్రానికి లేఖ రాశారు.. మార్పులు చేసి పంపిస్తామని చెప్పారన్నారు. మరోవైపు.. హైదరాబాద్ మెట్రో ఫేజ్-2ను కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేయదని కిషన్ రెడ్డి చెప్పారు. రేవంత్ మొఖం చూసో, నేను వద్దంటున్న మెట్రో ఆగదన్నారు. మరోవైపు.. ఏపీలో బీజేపీ సొంతంగా అధికారంలోకి వచ్చిన రోజు మతపరమైన రిజర్వేషన్లను ఎత్తి వేస్తుందని తెలిపారు. ముస్లింలు.. బీసీల రిజర్వేషన్లను తన్నుకు పోతామంటే ఎలా ఊరుకుంటామని అన్నారు. ముస్లిం రిజర్వేషన్‌లను హైకోర్టు కొట్టివేసిందని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. త్రిభాష సూత్రంను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపించారు. హిందీ మాట్లాడాలని బీజేపీ చెప్తుందా అని అన్నారు. నియోజకవర్గ పునర్విభజనలో దక్షిణాదికి అన్యాయం జరగదన్నారు.



యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్ ఆవిష్కరించిన సీఎం

**హైదరాబాద్, మార్చి 1:** యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. స్కూల్ యూనిఫార్మ్ నమూనాలను పరిశీలించిన సీఎం, సైనిక్ స్కూల్ తరహాలో పోలీస్ స్కూల్ కూడా దేశానికే రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యా విధానంలో కొత్త ఒరవడిని అవలంబించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్పోర్ట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించిన సీఎం, పోలీస్ అమరుల కుటుంబాల పిల్లలకు అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మంజీరాలో మునిగి ఇద్దరు మృతి

**మెదక్, మార్చి 1:** మెదక్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు మంజీరా నదిలో మునిగి ఇద్దరు మృతి చెందారు. కొల్చారం మండలం పోతంశెట్ పల్లి శివారులో రెండో బ్రిడ్జి వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఏడుపాయల జాతరకు వచ్చిన నలుగురు యువకులు స్నానం కోసం నదిలోకి దిగారు. దీంతో.. ఇద్దర నీట మునిగిపోగా, మరో ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. వీరంతా హైదరాబాద్ ఇందిరా నగర్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఏడుపాయల జాతరకు వచ్చిన నలుగురు యువకులు.. తిరుగు ప్రయాణంలో వెళ్తుండగా నదిలోకి స్నానానికి దిగారు. నదిలో మునిగి పోయిన వారిలో కృష్ణ (20), షామా (21) ఉన్నారు. ప్రమాదవశాత్తూ నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. వీరితో పాటు ఉన్న మరో ఇద్దరు యువకులు ప్రాణాలతో బయట పడ్డారు. మునిగిపోయిన వారిని పోలీసులు సహాయంతో బయటకు తీయించి.. మృతదేహాలను మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో 8మంది సజీవసమాధి

## భౌతిక కాయాల వెలికితీతకు తీవ్రంగా కృషి

## సహాయక చర్యల్లో ఎక్కడా పొరపాట్లు లేవన్న మంత్రి జూపల్లి



**దోమలపెంట, మార్చి 1:** ఎస్-ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈ మేరకు ప్రమాదంపై కీలక ప్రకటన చేశారు. ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. ఆదివారం రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్నానికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## ప్రజాపాలన అంటే గొంతెత్తిన వారిపై

# దాడి చేయడమా?

## బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడుల చేయడం హేయం : కేటీఆర్



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ప్రజాపాలన అంటే పాలకులు, అధికారుల నిర్లక్ష్యంపై గొంతెత్తి చెప్తే దాడులు చేయడమా అని..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యనాయక్ తండాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ దాడి అత్యంత హేయమైన చర్య అని పేర్కొన్నారు. నిన్న సాతాపూర్‌లో జరిగిన దాడి మరవముందే మరోసారి బీఆర్ఎస్ శ్రేణులపై ఇలా దాడి చేసిన ఘటన చూస్తే, కాంగ్రెస్ అరాచకాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతోందని అర్థమవుతోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నేతలు వరుస దాడులకు పాల్పడుతున్నా పోలీసులు కేవలం ప్రేక్షక పాత్రకే పరిమితమై అధికార పార్టీకి వత్తాసుపలుకున్నారు అని మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పీకల్లోతు కష్టాల్లో ఉన్న ప్రజల గొంతు వినిపించిన వారిపై విచక్షణా రహితంగా దాడిచేయడమేనా..? ఇందిరమ్మ రాజ్యం నాటి ఎమర్జెన్సీ రోజులకు కొల్లాపూర్ కేరాఫ్ అడ్రస్‌గా మారిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు ప్రశాంతంగా ఉన్న కొల్లాపూర్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఫ్యాక్షన్ తరహా దాడులు పెరిగిపోయాయని కేటీఆర్ తెలిపారు. మంత్రి జూపల్లి అండదండలతోనే ఈ విష సంస్కృతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇలాంటి దాడులకు బీఆర్ఎస్ శ్రేణులు భయపడే ప్రసక్తే లేదు. ఈ అసమర్థ ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన నిలదీస్తూనే ఉంటాం.. ఇప్పటికైనా పోలీసుశాఖ బాధ్యతగా వ్యవహరించి దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# రిజర్వేషన్ ఎక్కువగా మాలలే అనుభవించారు : మందకృష్ణమాదిగ



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఇప్పటి వరకు జనాభా ప్రతిపాదన కాకుండా ఎస్సీలో మాలలే ఎక్కువ రిజర్వేషన్ ఫలాలు అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులా లను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రా లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్రంలో పెరిగిన నేరాలు, హింసలు

## శాంతియుత తెలంగాణలో ఒక్కసారిగా దాడులు : హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి1 :** ఏడాది కిందటి వరకు శాంతియుతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హింస, నేరాలు పెరిగిపోతున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని నార్యానాయక్ తండాలో తాజాగా బీఆర్ఎస్ కేడర్‌పై జరిగిన దాడే దీనికి నిదర్శనమని ఆయన చెప్పారు. కాంగ్రెస్ వస్తే మార్పు వస్తుందని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణులను ఉసిగొల్పుతూ నిజంగానే మార్పు తెచ్చారు. కాంగ్రెస్ మార్క్ ఎమర్జెన్సీని ఆ పార్టీ కొల్లాపూర్‌లో అమలు చేయిస్తోంది. సాతాపూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై దాడి జరిగి ఒక రోజు గడవక ముందే నార్యానాయక్ తండాలో కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోయారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు గర్హనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల దాడులు పెరిగిపోతున్నా పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రచారం చేసుకునే హక్కు ప్రతిపార్టీకి ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడం ప్రతిపక్షాల కర్తవ్యం. బీఆర్ఎస్ ఈ పనులు చేస్తుంటే కాంగ్రెస్‌కు జీర్ణం కావడం లేదు. తమ వైఫల్యాలు ప్రజలకు తెలిస్తాయని భయపడుతూ దాడులుకు పాల్పడుతున్నది. బీఆర్ఎస్ ఉద్యమ పార్టీ. ఇలాంటి ఎన్నో అణచివేతలను ఎదుర్కొని నిలిచింది. దాడులకు, కేసులకు మా కార్యకర్తలు భయపడరు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. పోలీసులు నిందితులపై కఠిన చర్యలు తీసుకుని తమ కర్తవ్యం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాను అని హరీశ్‌రావు తెలిపారు.


# ఈ ఎండాకాలంలో మండుటెండలు తప్పవు

## హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



**హైదరాబాద్, మార్చి 1:** ఈ ఎండాకాలం మండుటెండలు తప్పవని, మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎండ తీవ్రత సాధారణం కంటే అధికంగా ఉంటుందని.. వడగాలులు కూడా తీవ్రంగా ఉంటాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఏప్రిల్, మే నెల వచ్చేసరికి 44 నుంచి 46 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. 1901 నుంచి 2025 వరకు సరాసరి సగటు తీసుకుంటే ఈ ఏడాది ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. ప్రధానంగా దక్షిణ, మధ్య తెలంగాణతో పాటు, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వెల్లడించింది. దక్షిణ, ఉత్తర తెలంగాణలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు సైతం సాధారణం కంటే రెండు డిగ్రీలు పెరిగే సూచనలున్నాయని తెలిపింది. 125 సంవత్సరాల సరాసరి సగటు తీసుకుంటే గాలిలో తేమ చాలా తగ్గిందని పేర్కొంది.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
ఆదివారం 2 మార్చి 2025

# అశాస్త్రీయ విభజన..
# కేంద్రం చోద్యం!

ఉమ్మడి ఎపి విభజన వల్ల రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. దాదాపు ఓ పదిహేను లక్షల కోట్ల అప్పులు రెండు రాష్ట్రాల నెత్తిన పడ్డాయి. బాగుపడ్డది మాత్రం కెసిఆర్ కుటుంబం, జగన్ కుటుంబం మాత్రమే. విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించిన దుందుడుకు చర్యల కారణంగా అనేకానేక సమస్యలు ఏర్పడ్డాయి. పదేళ్లు దాటినా సమస్యలు కొలిక్కి రావడం లేదు. విభజన సమయంలో శాస్త్రీయత లోపించింది. ఆస్తులు, అప్పులు ఎలా పంచుకోవాలన్నదానిపైనా స్పష్టత లేకుండా చేశారు. తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అన్న చందాన విభజన చేసి వదిలి పెట్టారు. ఈ పదేళ్లల్లో పాలకులు ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేసినా, కేంద్రం దృష్టి పెట్టలేదు. పట్టించుకోలేదు. నిలదీయలేదు. అప్పులు చేసారని పెదవి విరిచారు. అనుమతించిన ఢిల్లీ పెద్దలే ఇప్పుడు చోద్యం చూస్తున్నారు. తరవాత అధికారంలోకి వచ్చిన మోడీ నేతృత్వంలోని బిజెపి కూడా చిత్తశుద్దితో పనిచేయడం లేదు. సమస్యలు ముదురుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. విభజన చట్టం ప్రకారం.. కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నేతృత్వంలో.. ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేసి..దానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు అని పేరు పెట్టి.. మార్గదర్శకాలు జారీచేసినా.. ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సాగదీస్తున్నారు. దీంతో.. ఏయేటికాయేడు కృష్ణానదీ జలాల పంపకం సంక్లిష్టంగానే మారుతూనే ఉంది. దశాబ్దం గడిచినా.. ముఖ్యమంత్రులు మారినా చిక్కుముళ్లు వీడింది లేదు. తెలుగు రాష్ట్రం రెండుగా విడిపోయిందే నీళ్లు నిధులు నియామకాల పంచాయితీ మీద. ఇందులో మొదటిది నీళ్లు. విభజన జరిగితే నీటి యుద్దాలు ఖాయమని, మనతో మనమే కొట్లాడుకుంటామని అప్పట్లో వచ్చిన విమర్శలను విభజనవాదులు పట్టించుకోలేదు. సరికదా కేంద్రం చోద్యం చూస్తోంది. దీనికి గోదావరీ,కృష్ణా జలలాల వివాదమే నిదర్శనం. ఇరు రాష్ట్రాలకు ఆమోద యోగ్యంగా ఈ వివాదం పరిష్కరించడంలో కేంద్రజలశక్తి సంఘం పూర్తిగా విఫల మయ్యింది. పూతమందు లాగా అప్పటికప్పుడు ఏదో ఒక పరిష్కారం చూపి తప్పించుకుంటోంది. ఇది అన్ని రాష్ట్రాల విషయంలో అలాగే ఉంటుంది. స్పష్టమైన జలవిధానం అవలంబించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఇంకా చెప్పాలంటే జాతీయ జలవిధానం, నదుల అనుసంధానం అంశాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. రెండురాష్ట్రాల మీదుగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్ల వాటాలు తేలక..పాలి పంచాయితీల్లాగా సాగుతున్నాయి. వివాదాల పరిష్కారం కోసం కెఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పేర్లతో మేనేజ్‌మెంట్ బోర్డులు ఏర్పాటు చేసినా.. అవన్నీ ఉన్నా లేనట్టు.. ఉత్సవ విగ్రహాలుగానే మిగిలిపోతున్నాయి. ఎవరి రాష్ట్ర ప్రయోజనాలను వాళ్లు ఏకరూవు పెట్టుకుంటూ.. వాళ్ల వాళ్ల రాష్ట్రాల్లో ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. దీంతో సమస్య సజీవంగా ఉంటూ వస్తోంది. ముఖ్యంగా తెలంగాణ గడ్డమీద నీటి కటకట తీవ్రస్థాయిలో ఉంది. ఆరున్నర లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకున్నారు. సాగర్ ఎడమకాల్వకు ఇంకా నాలుగు తడులు కావాలి. హైదరాబాద్ సహా అనేక జిల్లాల్లో తాగునీటి అవసరాలు తీరనేలేదు. దీంతో సహజంగానే కృష్ణా నదీజలాల విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. ఇప్పుడే కాదు.. ఖరీఫ్, రబీ సీజన్లు మొదలయ్యే వేసవికాలం వస్తుందంటే చాలు ఏటా ఇవే ఒత్తిళ్లు ఉంటున్నాయి. కెఆర్ఎంబీ దగ్గర పంచాయతీలతో రెండు రాష్ట్రాల మధ్య అగాధం పెరుగు తూనే ఉంది.. కృష్ణా నదిలో నీళ్లు తక్కువ, దానిమీద కట్టిన ప్రాజెక్టులు ఎక్కువ. ఎగువున ఉన్న కర్నాటక అనేక ప్రాజెక్టులు కట్టడం వల్ల చుక్కనీరు రాని దుస్థితి ఉంది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో నిండిన తరవాత అధిక వర్షాలు వచ్చినప్పుడే దిగువకు నీరు విడుదల చేస్తున్నారు. ఈ విషయంలో కర్నాటక జలదోపిడీ చేస్తున్నా కేంద్రం నిలదీయలేక పోతోంది. ఇకపోతే గోదావరి నదిలో నీళ్లు ఎక్కువ.. కట్టిన ప్రాజెక్టులు తక్కువ. పోలవరం చేపట్టినా అది పూర్తి కాలేదు. తెలంగాణలో కాళేశ్వరం కట్టినా..అది నీటిని నిల్వ చేసుకునే ప్రాజెక్ట్ కాదు. దీంతో గోదావరి నీటిని పుష్కలంగా వాడుకునే వీలున్నా ఏటా వేలాది టిఎంసిలు వృధాగా సముద్రం పాలవుతున్నాయి. వీటిని ఉపయోగించుకునేలా ప్రణాళికలు లేవు. ఉన్నా ప్రాజెక్టులకు డబ్బులు లేవు. డబ్బులన్నీ పెన్షన్లు, ఉచిత పథకాలకే సరిపోతున్నాయి. గోదావరి నీళ్ల మళ్లింపు కోసం ఇరు రాష్ట్రాలు ఉమ్మడి ప్రణాళికులు చేయలేకపోతున్నాయి. ఇక ఉన్న కృష్ణా జలాల విషయంలో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కల్పించుకున్నా.. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ..ఏటా పంచాయితీలు తప్పడం లేదు. వేసవి ముంచుకొచ్చి సాగు-తాగు నీళ్ల అవసరాలు గుర్తుకొచ్చి నదీజలాల వాటాలపై రెండు తెలుగు ప్రభుత్వాలు తన్నులాడుకుంటున్నాయి. పట్టువిడుపుల ఊసే లేకుండా.. చెరోపక్క లాగుతూనే ఉన్నాయి రెండు ప్రభుత్వాలు. రాజకీయాలొద్దంటూనే రాజకీయాలు మాత్రమే చేస్తున్నాయి. పదేళ్లు దాటినా.. ప్రభుత్వాలు మారినా.. అదే లొల్లి.. ప్రతీ వేసవికీ ఈ పంచాయతీ తప్పడం లేదు. 66:34 నిష్పత్తితో 512-299 టీఎంసీల చొప్పున కృష్ణా నీళ్లను ఏపీ-తెలంగాణలు పంచుకోవాలి. ఇదీ విభజన తర్వాత జనాభా ప్రాతిపదికన 2015లో కుదిరిన ఒప్పందం.ఇటీవల నెలరోజుల వ్యవధిలో నాలుగుసార్లు సమావేశాలు ఏర్పాటు చేసి సంప్రదింపులు జరిపినా.. పంపకాల సమస్య కొలిక్కి రాలేదు. పైగా.. కొత్త సమస్యలు ఎదురవ్వడంతో మీరూ మీరూ కూర్చుని మాట్లాడుకోండి.. న్యాయబద్ధంగా వాటాలు పంచుకోండి అంటూ చేతులెత్తేసింది కెఆర్ఎంబి. నీటివాటాలే కాదు.. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల భద్రత.. ఏపీలో ఏర్పాటు కాబోయే కృష్ణాబోర్డు కార్యాలయం.. ఇలా వేటికవే ఎడతెగని సమస్యలుగా మారాయి. పదేళ్లపాటు కృష్ణా జలాల సమస్యలను పెద్దగా పట్టించుకోకుండా గాలికి వదిలేసిన ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు విమర్శలతో ఆనందం చేసుకుంటున్నారు. కృష్ణానదిలో నీళ్ల వాడకం లెక్క పక్కాగా తేలాలంటే టెలిమెట్రీ పరికరాలు అమర్చాలన్న డిమాండ్లు కూడా వస్తున్నాయి. అయినా.. తమ వాదనలను కేఆర్ఎంబీ పెడచెవిన పెడుతోందని.. ఏపీకి వత్తాసు పలుకుతోందని, పైనుంచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని తెలంగాణ సర్కార్ ఆరోపిస్తోంది. ఈ విధంగా బీజేపీ కూడా ప్రేక్షకపాత్ర వహిస్తోంది.

# మణిపూర్‌లో దారికొస్తున్న పరిస్థితులు

- 8 నుంచి రవాణాకు అనుమతులు
- ఉన్నతస్థాయిలో సమీక్షించిన హోంమంత్రి అమిత్ షా





**న్యూఢిల్లీ, మార్చి 1:** గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొనేలా కేంద్రం కృషి చేస్తోంది. ఇప్పుడు అక్కడ రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి.. కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. దిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపుర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

# ఢిల్లీలో కాలుష్య నివారణకు చర్యలు

## 15 ఏళ్లు పైబడ్డ వాహనాలకు నో పెట్రోల్



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశ రాజధాని దిల్లీ లో కాలుష్య నివారణకు చ ర్యలు మొదలయ్యాయి. ఇందులో బాగంగా కొత్తగా కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. 'పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.



# 7నుంచి శ్రీవారి తెప్పోత్సవాలు

**తిరుమల, మార్చి 1 :** తిరుమలలో 7 నుంచి 13వ తేదీ వరకు శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు జరగనున్నాయి. ప్రతిరోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. తొలిరోజు సీతాలక్ష్మణ ఆంజనేయస్వామి సమేత శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామి పుష్కరిణిలో తెప్పపై మూడుచుట్లు విహరిస్తారు. చివరి మూడు రోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి మూడవరోజు మూడు, నాలుగో రోజు ఐదు, చివరిరోజు ఏడు చుట్లు తెప్పపై విహరించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. లాగే శ్రీలక్ష్మి జయంతి, తుంబురతీర్థ ముక్కోటి, అన్నమాచార్య వర్ధంతి కార్యక్రమాలనూ టీటీడీ నిర్వహించనుంది.

# నెలరోజులపాటు డెమో రైళ్లు రద్దు

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** కాచిగూడ-నిజామాబాద్ మధ్య నడిచే (77601/77602)డెమూ రైళ్లను శనివారం నుంచి మార్చి నెలాఖరు దాకా రద్దు చేసినట్లు దక్షిణమధ్య రైల్వే ప్రకటించింది. కాచిగూడ-నిజామాబాద్ సెక్షన్‌లో ట్రాక్ పునరుద్ధరణ పనులు జరుగుతున్న కారణంగానే ఈ రైళ్లను రద్దు చేసినట్లు సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు. లింగంపల్లి-విజయవాడ మధ్య నడిచే ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ (ఎంప్లాయీస్ ట్రైన్)కు అదనంగా మరొక ఏసీ చైర్‌కార్‌ను జత చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. శ నివారం విజయవాడ నుంచి లింగంపల్లి వచ్చే (12795) ఎక్స్‌ప్రెసలో, ఆదివారం లింగంపల్లి నుంచి విజయవాడ వెళ్లే (12796) ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణికులకు అదనపు ఏసీ చైర్‌కార్ 15రోజుల పాటు అందుబాటులో ఉంటుందని సీపీఆర్ఓ శ్రీధర్ తెలిపారు.

# పంజాగుట్ట హోటల్‌లో అగ్నిప్రమాదం

## తక్షణ చర్యలతో తప్పిన ముప్పు

**హైదరాబాద్, మార్చి 1:** పంజాగుట్టలోని షాన్‌బాగ్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. షాన్‌బాగ్ హోటల్‌లోని ఐదో అంతస్తులో మంటలు ఎగసి పడ్డాయి. కిచెన్‌లోని తందూరి రోటీ బట్టీలోని చిమ్మిలో ఆయిల్ పేరుకు పోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన హోటల్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపు చేసారు. మరోవైపు.. ఈ ప్రమాదంపై అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించారు. వారు వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలార్పారు. ఈ అగ్ని ప్రమాదంపై పంజాగుట్ట సీఐ శోభన్ కుమార్ మాట్లాడుతూ.. పంజాగుట్టలోని షాన్ బాగ్ హోటల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పారు. వంటగదికి అనుసంధానమైన చిమ్నీ నుంచి స్వల్పంగా మంటలు చెలరేగాయని.. అప్రమత్తమై ఎమ్జ్గ÷న్సీ సిలిండర్‌తో సిబ్బంది మంటలు ఆర్పేశారని తెలిపారు. అనంతరం.. ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించామని.. తందూరి రోటీ- చిమ్నీలో నూనె చుక్కలు పేరుకుపోవడంతో స్వల్పంగా మంటలు చెలరేగాయని సీఐ చెప్పారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని.. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శోభన్ కుమార్ తెలిపారు.

# వైభవంగా బ్రహ్మోత్సవాలు

## 11వ తేదీన ముగియనున్న ఉత్సవాలు



**యాదగిరిగుట్ట, మార్చి 1 :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో శనివారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలిపూజల్లో ఆలయ ఆనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భాస్కర్ రావు, ప్రధాన అర్చకులు నల్లన్థీఘల్ లక్ష్మీ నరసింహ చార్యులు, కాండూరి వెనకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనర సింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ఈ నెల 11 వరకు జరుగనున్నాయి. 1 నుంచి 3 వర కు సహస్రావధాని పద్మశ్రీ గరికపాటి నరసింహారావు 'నృసింహ వైభవం' ఆధ్యాత్మిక ప్రవచనం, 9వ తేదీ వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 7న స్వామివారి ఎదుర్కోలు, 8న తిరుకల్యాణం, 11న అష్టోత్తర శతఘటా భిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హెూ మం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

# దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరెట్ చేయాలి:: సెర్ఫ్ సి. ఈ. ఓ దివ్యదేవరాజన్

**నూతన దివ్యాంగులకు మీ సేవా ద్వారా యూ.డి.ఐ.డి కార్డు దరఖాస్తు**

**సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి దివ్యాంగులకు డి.ఆర్.డి.ఓ లు యూ.డి.ఐ.డి జనరేట్ చేయాలి**

**మార్చి 01 నుంచి నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల జారీ**

**యూ.డి.ఐ.డి కార్డుల దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడుతాయి**

**సోలార్ విద్యుత్ ప్లాంట్ల డి.పి.ఆర్. లను తయారు చేయాలి**

**యూనిక్ డిసేబులిటీ ఐ.డి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సెర్ఫ్ సి. ఈ. ఓ**



**కరీంనగర్ జనతా న్యూస్:** ప్రతి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ జనరేట్ చేయాలని సెర్ఫ్ సీఈవో దివ్యదేవరాజన్ అన్నారు. శనివారం సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్ ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. సెర్ఫ్ సి ఈ ఓ దివ్యదేవరాజన్ మాట్లాడుతూ, దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ బదులు యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ చేయాల్సి ఉంటుందని, సదరన్ సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీ కు బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతం తో కూడిన సదరం సర్టిఫికెట్ ను యూ.డి.ఐ.డి పోర్టల్ లో నమోదు చేయాలని, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా ఇంటి అడ్రస్ కు అందుతుందని ఆమె తెలిపారు. అంధులకు విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుందని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూ.డి.ఐ.డి జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 28,2025 వరకు జారీ చేసిన సదరన్ సర్టిఫికెట్లతో చేయుట పెన్షన్, ఇతర సదుపాయాలను మన రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డు తప్పనిసరి అని అన్నారు. మార్చ్ ఒకటి నుంచి దివ్యాంగులకు యూ.డి.ఐ.డి జారీ చేయడం జరుగుతుందని, వీటి ద్వారానే పెన్షన్ ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, విఓఏలకు , సీసీలకు ఎంపీడీవోలకు, ఏడిఎంలకు యూ.డి.ఐ.డి దరఖాస్తుల నమోదు పై అవగాహన శిక్షణ అందించాలని అన్నారు. ఆసుపత్రిలో యూ.డి.ఐ.డీ నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు అప్పుడు దివ్యాంగులకు కుర్చీలు త్రాగు నీరు ఇటువంటి వస్తువులు కల్పించాలని అన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి నూతనంగా కావాల్సిన వస్తువుల ప్రతిపాదనలు అందజేయాలని ఆమె కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరేట్ చేయాలని అన్నారు.

ప్రధానమంత్రి కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలలో స్థలాలను గుర్తించడం జరిగిందని, అక్కడ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు చేసే విధంగా డి.పి.ఆర్.లను తయారు చేయాలని సి ఈ ఓ సూచించారు. వ్యవసాయ ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధులు, ప్రధానమంత్రి కుసం పథకం వినియోగించుకొని రైతులు మహిళా సంఘాల ద్వారా నడిపేలా చిన్న చిన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ శ్రీధర్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.

# డోంట్ వర్రీ...వార్ వన్ సైడ్ - గెలుపు మనదే

**- సంబరాలకు సిద్ధం కండి... కాంగ్రెస్ శ్రేణులకు విఎన్ఆర్ పిలుపు**

**- గెలుపుపై నరేందర్ రెడ్డి భరోసా**



కరీంనగర్, జనతా న్యూస్: ఈనెల 27 న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని.. గెలుపు కాంగ్రెస్ పార్టీ దేనని ,కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధంకావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.. శనివారం కలెక్టరేట్ వద్ద గల ఓ హోటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుండే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టబద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని.. వారంతా తన అభ్యర్థనను నిన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని రేపటి కౌంటింగ్ లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు..గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని.. బిజెపి బీఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తన పై చేసిన ఆరోపణలను,విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని ఓటరు సైలెంట్ గాఓటు వేసి తన పని తాను చేసుకొని వెళ్లాడని తన గెలుపును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నాడని, మూడో స్థానానికి వెళుతున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెర లేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయలతో పట్టుపడ్డ.ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని.. తాను ఫోన్ లిఫ్ట్ చేయడని... తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని. అవన్నీ పట్టబద్రులు పట్టించుకోలేదని..తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు,కాంగ్రెస్ శ్రేణులు అంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని... వారందరికీ తాను రుణపడి ఉంటాననిపేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానని నడిపించారు..

# రైతులకు భీమా కల్పించలేని వ్యవసాయ కమిషనర్ ను విధుల నుండి తొలగించాలి

**భూపలపట్నం రైతు గుఱ్ఱం దేవేందర్ కుటుంబానికి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం 5 లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లింపచేయాలి**

**... బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**



కరీంనగర్ జనతా న్యూస్ : ఇటీవల గుండె పోటు తో మృతి చెందిన చొప్పదండి మండలం భూపలపట్నం గ్రామానికి చెందిన రైతు గుఱ్ఱం దేవేందర్ రెడ్డి కి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున జరిగిన విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతు గుర్రం దేవేందర్ రెడ్డి కి 2022 లోనే పట్టాదారు పాస్ బుక్ జారీ అయినప్పటికీ రైతు బీమా పథకంలో అతని పేరు నమోదు కాలేదని , ఇన్నేళ్లుగా అతని పేరు బీమా పథకంలో నమోదు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. బీమా లేని కారణంగా మృతుడు దేవేందర్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉందన్నారు. ఆపదలో రైతు కుటుంబాల ను ఆదుకునేందుకు ఉద్దేశించిన రైతు భీమాపథకంపరిహారంఅందక నేడు అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుందన్నారు. రైతు బీమా భీమా నమోదు చేయించని సంబంధిత అధికారుల, ప్రభుత్వ వైఫల్యానికి భాధ్యత వహించి స్థానిక చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం రైతు కుటుంబానికి ఐదులక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హత కలిగి రైతు బీమా లో నమోదు చేయించబడని రైతుల సంఖ్య ఏడున్నర లక్షలు గా ఉ ందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయన్నారు. తెలంగాణ పల్లెల్లో ప్రతి గ్రామంలో సుమారు 50 నుంచి 100 మంది రైతులు రైతు బీమా పథకంలో నమోదు చేయబడలేదన్నారు . ఇలాంటి రైతులకు బీమా లేని కారణంగా ఆకస్మాత్తుగా వారు ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే వాళ్ల కుటుంబాలకు ధిక్కెవరని ఆయన ప్రశ్నించారు.బడ్జెట్లో రైతు బీమాకు డబ్బులు కేటాయించామని గొప్పలు చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో అర్హత ఉన్న రైతులను కూడా నమోదు చేయడంలో అశ్రద్ధ , నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు . రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఏడున్నర లక్షల మంది రైతులను బీమా పథకంలో నమోదు చేయించకుండా వ్యవసాయ శాఖ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దీనికి బాధ్యత వహిస్తూ తెలంగాణ వ్యవసాయ కమిషనర్ ని వెంటనే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ శాఖ పనితీరు పట్ల అశ్రద్ధను చూపుతున్న ఆ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు తొట్ల తిరుపతి గుడిపాక సురేష్, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య ,భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్ ,సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి, మొగిలి సారయ్య , ఉకంటి నరసింహారెడ్డి, దామెర మధుసూదన్ రెడ్డి ,వెంకటేష్ అఖిల్ గాండ్ల వేణు గోపాల్ ,గోపు వెంకట్ రెడ్డి , శంకర్, దూస చిరంజీవి, టంగు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పని చేస్తే రాబోయే అన్ని ఎన్నికల్లో విజయం మనదే:కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్, జనతా న్యూస్: నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ కెసి క్యాంపు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమలాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవకముందే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు నెరవేర్చడంలో పూర్తిస్థాయిలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై విసుకు చెందిన తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడం లేదని, వాటి అమలు కోసం ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు నిలదీయాలని అన్నారు. . ఇకపై రాబోయే ప్రతి ఎన్నికల్లో నాయ కులంతా కష్టపడి పనిచేస్తే విజయం తప్పక మనదే అవుతుం దన్నారు. ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలను కూడా ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వేర-వేరుగా జరిగిన ఈ సమావేశాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుపతి రావు, సత్యనారాయణ రావు, పిఎస్సిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు లక్ష్మణ్ రావు, నవీన్ కృష్ణప్రసాద్ మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీలతో పాటు కమలాపూర్ మండలంలోని ఉప్పలపల్లి,ఉప్పల్, దేశరజ్ పల్లి, కాన్పర్తి, చంబున్ పల్లి,భీంపల్లి, కన్నూర్, కొత్తపల్లి, గుండెడ్, మర్రిపల్లి, మర్రిపల్లి గూడెం, వంగపల్లి, పంగిడిపల్లి, గూడూరు, అంబాల,శ్రీరాములపల్లి, గునిపర్తి, మాదన్నపేట్, శనిగరం, గోపాల్ పూర్, లక్ష్మీపూర్, నేరెళ్ళ, కమలపూర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మీ త్యాగాలను మన జాతి మరువదు

**మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు.**

**రిజర్వేషన్ పోరులో మరణించిన అమరులను స్మరించుకున్న మండల ఎమ్మార్పీఎస్ నాయకులు.**

జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండల కేంద్రంతో పాటు మండలంలోని వడ్లూరు, బేగంపేట, గూడెం మరియు వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మరియు జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల అనుసారం శనివారం రిజర్వేషన్ పోరాటంలో అసువులు బాపిన అమరవీరులను స్మరిస్తూ , సంస్మరణ సభలు ఏర్పాటు చేసి వారి చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నట్లు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల పోరాటం తో సాధించిన ఎస్సీ వర్గీకరణ ను, పోరాటంలో అమరులైన వీరులకు అంకితం అని, వారి త్యాగాలను మాదిగ జాతి ఎప్పటికీ మరువదని, ప్రతి మాదిగ బిడ్డ గుండెల్లో అమరులు ఉంటారని పేర్కొన్నారు. అనంతరం వివిధ ఎమ్మార్పీఎస్ నాయకులు వివిధ కుల సంఘ నాయకులు అమరుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చింతకింది పరుశరాములు, నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘం నాయకులు తిరుపతి రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోనగం రాజేశం గౌడ్, వివిధ పార్టీల నాయకులు వంగల నరేష్, దీటి బాల నర్స్, బోనగిరి రూపేష్, సంగెం మధు, కొమురయ్య, రాజు, గడ్డం కొమురయ్య, కొంపెల్లి రాజు, తాడిశెట్టి భూమయ్య, మోదుంపల్లి రాజు, బోనగిరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి నిదర్శనం గుగ్గిళ్ళ గ్రామపంచాయతీ సిబ్బంది

**ఫిర్యాదు పట్టించుకోని గ్రామ కార్యదర్శి.**



జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ గ్రామపంచాయతీ సిబ్బంది ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఉదాసీనతతో వ్యవహరిస్తుందని, చెప్పడానికి నిదర్శనం, అదే గ్రామానికి చెందిన పంతంగి సత్తవ్వ ఇంటి ముందు గత రెండు నెలల నుండి పైప్లైన్ పగిలి పరిసర ప్రాంతాలు బురదమయం కావడంతో పంచాయతీ సిబ్బందికి, తన ఇబ్బందిని చెప్పగా, ఇప్పుడు చేస్తాం, రేపు చేస్తాం అని దాటవేసే విధానం అనుసరిస్తున్నారని, ఇదే విషయం పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేస్తే నిర్లక్ష్యంగా మాట్లాడడంతో బాధితురాలు స్వయంగా శనివారం పైప్ లైన్ పగిలిన చోట పూడిక తీసి, సరి చేసుకున్నానని, అలాగే మోరి కూడా తానే శుభ్రం చేసుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏమరుపాటులోనే కండువాలు కిందపడ్డాయి..

**పార్టీ తరపున విచారణ వ్యక్తం చేస్తున్నాం**

**మాజీ జెడ్పీటీసీ ముదిరాజ్‌లకు క్షమాపణ చెప్పాలి**

**బీజేపీ నాయకుడు పొన్నం శ్రీనివాస్**



చిగురుమామిడి, జనత న్యూస్: గతనెల 27న నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో నంబర్ ప్లేట్ లేని ఓ కారును తనిఖీ చేస్తుండగా ముదిరాజ్ జెండాలు కింద పడ్డాయని, ఇది కేవలం తమ పార్టీ నాయకుల ఏమరుపాటుతోనే చోటుచేసుకుందని, దీనికి చింతిస్తున్నామని బీజేపీ నాయకులు తెలిపారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకుడు పొన్నం శ్రీనివాస్ ఇతర కార్యకర్తలతో కలిసి మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక కాంగ్రెస్ నాయకుడికి సంబంధించిన నంబర్ ప్లేట్ లేని కారులో కాంగ్రెస్ నాయకులు డబ్బులు పంచారని, బీజేపీ కార్యకర్తలు, నాయకులు గుర్తించి పోలీసులకు పట్టించే క్రమంలో అక్కడున్న కాంగ్రెస్ నాయకులు పారిపోయారని, కారు డిక్కీ ఓపెన్ చేసి కాంగ్రెస్ కరపత్రాలు, వేర్వేరు నంబర్ ప్లేట్లను పోలీసులు, మీడియాకు చూపించే క్రమంలో కొన్ని ముదిరాజ్ కండువాలు కింద పడ్డాయని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధిగా ఉండి.. రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ముదిరాజ్ కండవాలను నంబర్ ప్లేట్ లేని కార్‌లో పెట్టి ముదిరాజ్‌ల ఆత్మగౌరవాన్ని మంట కలిపేలా వ్యవహరించిన సదరు వ్యక్తి ముదిరాజ్లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సదరు నాయకుడు తన వ్యక్తిగత సమస్యను ముదిరాజ్ సామాజిక వర్గానికి ఆపాదిస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్న కులద్రోహి మాటలు నమ్మొద్దని కుల సంఘం పెద్దలకు విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్‌లకు పెద్దపీట వేస్తున్నది కేవలం బీజేపీ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్, చెరుకు రాజయ్య ముదిరాజ్, మల్లం సతీష్ ముదిరాజ్, గుళ్ళ సాయికృష్ణ ముదిరాజ్, పెసరి హరీష్ ముదిరాజ్, గందె చిరంజీవి ముదిరాజ్ ,బొల్లి సాయి ముదిరాజ్, గర్దాసు సతీష్, బుధార్థి మహేందర్, సందేవేని బాలయ్య, దొంత కరుణాకర్, ముదిగిరి రాజు, సిద్దెంకి అనిల్, కోయాడ నాగార్జున, పైడిపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే సస్పెండా!

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోనగం రాజేశం గౌడ్



జనత న్యూస్ బెజ్జంకి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనాలో బీసీ కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినందుకు బీసీ నాయకుడు ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్( తీన్మార్ మల్లన్న )ను అధికార కాంగ్రెస్ పార్టీ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అన్యాయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బోనగం రాజేశం గౌడ్ బెజ్జంకి మండల కేంద్రంలో శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ కులాలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తే పార్టీ నుండి సస్పెండ్ చేస్తారా? ప్రభుత్వ విధానం వెనుకబడిన కులాలను అనుగదృక్కే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల బీసీ సంక్షేమ సంఘం తీవ్ర అసంతృప్తిగా ఉందని అన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి బొలిశెట్టి శివయ్య సన్మానం



హుస్నాబాద్: మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్యకు శనివారం ఘన సన్మానం జరిగింది. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, చిగురుమామిడి మండల మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు చిట్టంపెల్లి శ్రీనివాస్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శివయ్యను శాలువాతో సన్మానించి గౌరవించారు. ఆయన నూతన బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. మున్నూరు కాపు సంఘానికి శివయ్య విశేష సేవలు అందిస్తున్నారని,మున్నూరు కాపుల అభివృద్ధికి అయన సేవలు ఎంతగానో దోహదపడుతాయని వారు అభిప్రాయపడ్డారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం సందర్శించిన కలెక్టర్



కరీంనగర్ జనతా న్యూస్: కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన పిజియన్ బాక్స్ లను, సి సి కెమెరాలని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 3 నుండి జరగబోయే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం 21 టేబుళ్లు, టీచర్స్ 14 టేబుల్లు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు విధులు తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్ట్ లలో విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. ఈ సందర్శనలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయి, లక్ష్మీ కిరణ్, ఆర్డీఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

## 14వ బిడ్డకు జన్మనిచ్చిన ఎలాన్ మస్క్..

**వాషింగ్టన్ :** ప్రపంచ కుబేరుడు, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ మరోసారి తండ్రి అయ్యాడు. ఇప్పటికే 13 మంది పిల్లలకు తండ్రి అయిన మస్క్.. 14వ బిడ్డకి స్వాగతం పలికాడు. న్యూరాలింక్ ఎగ్జిక్యూటివ్, ఎలోన్ మస్క్ భాగస్వామ్యి అయిన శివోన్ జలిస్‌కు మగబిడ్డ పుట్టాడు. ఆ చిన్నారికి 'సెల్డాన్ లైకుర్గస్' అని పేరు పెట్టినట్లు శివోన్ జిలిస్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఆమె ట్వీట్‌కు హార్ట్ సింబల్‌తో ఎలాన్ మస్క్ రిప్లయ్ ఇచ్చాడు.కాగా, వీరికి ఇప్పటికే ముగ్గురు సంతానం ఉండగా, తాజాగా 4వ సంతానానికి జన్మనిచ్చారు. 2021లో మస్క్ జిలిస్ కవల పిల్లలకు (స్ట్రైడర్ , అజూర్) జన్మనిచ్చారు. 2024లో జిలిస్ మూడవ బిడ్డకు ( ఆర్కాడియా) జన్మనిచ్చింది. ఎక్కువమంది సంతానం లేకపోతే నాగరికత కుంగిపోతుందని, తన మాటలు రాసిపెట్టుకోవాలని గతంలో ఎలాన్ మస్క్ వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.ఇక 52 ఏళ్ల ఈ టెక్ దిగ్గజం పలువురు మహిళల ద్వారా 14 మందికి తండ్రి అయ్యాడు. మస్క్ మొదటి భార్య జస్టిన్‌కు 2002లో జన్మించిన తొలిబిడ్డ అనారోగ్య కారణాలతో 10 వారాలకే మృతి చెందింది. తర్వాత ఆ జంట ఐవీఎఫ్ పద్ధతిలో ఐదుగురు పిల్లలకు జన్మనిచ్చింది. 2008లో వారిద్దరూ విడిపోయారు. ఇక కెనడియన్ గాయని గ్రిమ్స్‌కు మస్క్ కారణంగా ముగ్గురు పిల్లలు పుట్టారు. ప్రస్తుతం మస్క్ జిలిస్‌తో సహజీవనం చేస్తున్నారు. వీరికి ఇప్పటికే ముగ్గురు పిల్లలు ఉండగా.. తాజాగా ఈ జంట నాలుగో బిడ్డకు జన్మనిచ్చింది.ఇటీవల తన బిడ్డకు తండ్రి మస్క్ అంటూ రచయిత్రి ఆష్లీ సెయింట్ క్లైయిర్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఐదు నెలల క్రితమే తానో బిడ్డకు జన్మనిచ్చానని అయితే గోప్యత, భద్రతా కారణాల వల్ల ఈ విషయం బహిర్గతం చేయలేదని ఆమె తెలిపారు. దీనిపై ఇప్పటివరకు మస్క్ ఎలాంటి స్పష్టమైన ప్రకటనా చేయలేదు.

# మణిపూర్ పరిస్థితులపై సమీక్ష

### అమిత్ షా కీలక ఆదేశాలు



**ఢిల్లీ:** గత రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో అల్లకల్లోలంగా మారిన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రంలోని భద్రతా పరిస్థితులపై ఉన్నత స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించి..కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా మార్చి 8నుంచి రాష్ట్రంలోని అన్ని మార్గాల్లో ప్రజల రాకపోకలు స్వేచ్ఛాయుతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అడ్డంకులు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.హింసతో రగిలిపోతున్న ఈశాన్య రాష్ట్రంలో సాధారణ స్థితిని పునరుద్ధరించడంపై అమిత్ షా అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. ఢిల్లీలో నిర్వహించిన ఈ సమావేశంలో మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆర్మీ, పారామిలటరీ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించిన తర్వాత అక్కడి పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. దాదాపు రెండేళ్లుగా జాతుల మధ్య వైరంతో రగులుతున్న మణిపూర్‌లో కల్లోల పరిస్థితుల నేపథ్యంలో ఇటీవల సీఎం బీరెన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో అక్కడ రాష్ట్రపతి పాలన విధించిన కేంద్ర ప్రభుత్వం అధికారాలన్నింటినీ అక్కడి గవర్నర్‌కు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో తమ వద్ద ఉన్న అక్రమ ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు గవర్నర్ అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏడు రోజులలో దాదాపు 300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

## 15 ఏళ్లు దాటిన వాహనాలకు

# బంకుల్లో ఇంధనం బంద్..!



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీ లో కొలువుదీరిన కొత్త ప్రభుత్వం కీలక నిర్ణయాలు ప్రకటించింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం పర్యావరణ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో అధికారులు భేటీ అయ్యారు. 15 ఏళ్లు పైబడిన వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఈ సందర్భంగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. "పెట్రోల్ బంకుల వద్ద గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తాం. 15 ఏళ్లు పైబడిన వాహనాలను అవి గుర్తిస్తాయి. దాంతో వాటికి ఇంధనం అందదు" అని మంత్రి వెల్లడించారు. ఈ ఆంక్షలకు సంబంధించి కేంద్ర పెట్రోలియం శాఖకు సమాచారం ఇస్తామని తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఏటా శీతాకాలం సమయంలో ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాత్కాలిక చర్యలకే ప్రాధాన్యమిస్తున్నాయి తప్పితే శాశ్వత చర్యలపై దృష్టి సారించడం లేదు. దాంతో నగరవాసులు స్వచ్ఛమైన గాలి అందక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యా సంస్థలను మూసి వేయాల్సి వస్తోంది. విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దాంతో జనజీవనం అస్తవ్యస్తమవుతోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే ప్రధాన అంశమైంది. కాలుష్య కట్టడికి ఆప్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదంటూ ప్రచారంలో భాగంగా భాజపా విమర్శలు గుప్పించింది. ఇప్పుడు అధికారంలోకి రాగానే ఆ దిశగా పలు చర్యలు ప్రారంభించింది. కొత్త ప్రభుత్వం కేంద్రం తీసుకువచ్చిన తుక్కు విధానాన్ని సమర్థవంతంగా అమలుచేయనున్నట్లు తెలుస్తోంది. తుక్కు విధానం వల్ల ఫిట్‌నెస్ లేని వాహనాలకు స్వస్తి పలకడంతో పాటు కాలుష్యం తగ్గడానికి దోహదపడనుంది.

# ఎన్నికల రేసులో కొనసాగుతా..

### కెనడా మంత్రి అనితా ఆనంద్



**కెనడా :** కెనడాలో ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేస్తానని గత నెలలో ప్రకటించారు. ఈ క్రమంలో తదుపరి ప్రధాని ఎన్నిక ఆసక్తిగా మారింది. అయితే, కొన్ని రోజుల ముందు పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించిన రవాణా మంత్రి, భారత సంతతికి చెందిన అనితా ఆనంద్ తాజాగా మరో ప్రకటన చేశారు. తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఎక్స్ వేదికగా వెల్లడించారు. 'అమెరికా చట్టవిరుద్ధమైన సుంకాల బెదిరింపుల నేపథ్యంలో కెనడా అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మన దేశ భవిష్యత్తుకు సంబంధించి ఇది చాలా క్లిష్టమైన సమయం. ఇలాంటి సమయంలో నేను దూరంగా ఉండలేను. ప్రజలకు నా సేవలు అందించడానికి, తదుపరి ఫెడరల్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్నా' అని ఆమె రాసుకొచ్చారు. ట్రూడో రాజీనామా ప్రకటన అనంతరం ప్రధాని రేసులో పలువురి పేర్లు ప్రముఖంగా వినిపించాయి. అందులో అనితా ఆనంద్ పేరు కూడా ఉంది. అయితే, కొన్నాళ్లక్రితం ప్రధాని రేసు నుంచి తాను తప్పుకొంటున్నట్లు ఆమె ప్రకటించారు. ఓక్విల్లే పార్లమెంట్ ఎంపీగా మరలా ఎన్నికవ్వాలని కోరుకోవట్లేదన్నారు. ఈ క్రమంలోనే తన నిర్ణయాన్ని మార్చుకున్నట్లు తాజాగా వెల్లడించారు. తమిళ్, పంజాబీ మూలాలున్న అనితా 2019లో ఓక్‌విల్లే నుంచి ఎంపీగా ఎన్నికైన వెంటనే ట్రూడో క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. 2019 నుంచి 2021 వరకు ప్రజాసేవల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రెండేళ్లపాటు రక్షణమంత్రిగానూ వ్యవహరించారు. ఇటీవల మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ తర్వాత రవాణా, అంతర్గత వాణిజ్య వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన ఫిజీషియన్, తల్లి పంజాబ్‌కు చెందినవారు. ప్రస్తుత ప్రధాని జస్టిన్ ట్రూడో తన పదవికి రాజీనామా చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. దీంతో ఆయన స్థానంలో తదుపరి నాయకుడిని ఎన్నుకునే పనిలో పార్టీ నిమగ్నమైంది. ఈక్రమంలో తదుపరి ప్రధాని రేసులో లిబరల్ పార్టీ నేతలు క్రిస్టినా ఫ్రీలాండ్, మార్క్ కార్నీ, డొమినిక్ లీ బ్లాంక్, మెలనీ జోలీ, ఫ్రాంకోయిస్ ఫిలిప్పీ, క్రిస్టీ క్లార్క్‌తో పాటు భారత సంతతి ఎంపీలు అనిత ఆనంద్, జార్జ్ చాహల్ పేర్లు వినిపిస్తున్నాయి.

# యూఎస్ ఎయిడ్ నిలిపివేత..

### భారత్‌లో మూతపడిన ట్రాన్స్‌జెండర్ల కోసం ఏర్పాటుచేసిన మూడు క్లినిక్‌లు




**ఢిల్లీ :** అంతర్జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించే యూఎస్ ఎయిడ్ సేవలను నిలిపివేస్తున్నట్లు అమెరికా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ప్రభావం భారత్‌పై పడినట్లు పలు నివేదికలు పేర్కొంటున్నాయి. యూఎస్ ఎయిడ్ నుంచి భారత్‌కు అందుతున్న సాయం నిలిచిపోవడంతో దేశంలో ట్రాన్స్‌జెండర్ల కోసం ఏర్పాటుచేసిన మూడు క్లినిక్‌లు మూతపడినట్లుగా వార్తలు వస్తున్నాయి. దీనివల్ల దాదాపు 5 వేల మందికి వైద్యసేవలు అందట్లేదని నివేదికలు పేర్కొంటున్నాయి. భారత్‌లోని హైదరాబాద్, కళ్యాణ్, పుణె ప్రాంతాల్లో ఈ క్లినిక్‌లు ఏర్పాటుచేశారని నివేదికలు పేర్కొంటున్నాయి. 2021లో హైదరాబాద్‌లో మొదట ఈ ఆస్పత్రిని ప్రారంభించినట్లు సమాచారం. ఈ క్లినిక్‌ల ద్వారా ట్రాన్స్‌జెండర్లకు హార్మోన్ థెరపీపై అవగాహన, మందులు, మానసిక ఆరోగ్యంతో పాటు హెచ్‌ఐవీ, ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధులపై కౌన్సెలింగ్, సాధారణ వైద్య సంరక్షణ, న్యాయసహాయంతో సహా పలు సేవలను అందించినట్లు నివేదికలు పేర్కొంటు న్నాయి. ఈ సేవలు అందించడానికి ప్రతిఒక్కరికీ ఏడాదికి రూ.30 లక్షల వరకు అవుతుందని తెలిపాయి. ప్రస్తుతం యూఎస్ ఎయిడ్ నిధులు అందకపోవడంతో ఈ సేవలు నిలిచిపోయినట్లు తెలుస్తోంది. భారత్‌లోని మూడు ట్రాన్స్‌జెండర్ల క్లినిక్‌లు మూసివేసినట్లు వస్తున్న వార్తలపై ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ , రిపబ్లికన్ సెనెటర్ జాన్ కెన్నెడీ స్పందిస్తూ.. అమెరికా ప్రజలు చెల్లిస్తున్న పన్నుల వల్ల ఏ దేశాలు బాగుపడుతున్నాయో.. ఎవరికి నిధులు వెళ్తున్నాయో ఇప్పటికైనా అర్థం అయ్యిందా అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికి, ఆ దేశాల అభి వృద్ధికి, భద్రతకూ నిధులు సమకూర్చడానికి అమెరికా యూ ఎస్‌ఎయిడ్‌ను నెలకొల్పింది. ఈ సంస్థ ప్రపంచ దేశాలకు వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది. కాగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత ప్రభుత్వం చేసే వృథా ఖర్చులను తగ్గించడానికి ఎలాన్ మస్క్ నేతృత్వంలో డోజ్ సంస్థను రూపొందించారు. యూఎస్ ఎయిడ్ ద్వారా వృథా ఖర్చులు ఎక్కువవుతున్నాయని, అది నేరగాళ్ల సంస్థ అని మస్క్ ఆరోపించడంతో.. ఆయన సూచన ల మేరకు తొలుత కొంతకాలంపాటు యూఎస్‌ఎయిడ్ సేవల ను నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అనంతరం ఆ సంస్థలోని వేల మంది ఉద్యోగులను తొలగించి.. దానిని మూసివేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. దీంతో ఇన్నాళ్లు యూఎస్ ఎయిడ్‌పై ఆధారపడిన దేశాలపై తీవ్ర ప్రభావం పడింది.



# ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టుల మృతి

### మృతుల్లో మహిళా నక్సలైట్!


**కొత్తగూడెం :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు సమాచారం అందడంతో కోబ్రా, డీఆర్జీ, జిల్లా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో తారసపడ్డ మావోయిస్టులు భద్రతాబలగాలపై కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన సుమారు 500 మందితో కూడిన భద్రతా దళాలు నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టాయి. మావోయిస్టుల కాల్పులతో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య నాలుగు విడతలుగా కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గంలో పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు వారికి సంబంధించిన మారణాయుధాలు, ఇతర వస్తు, సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నట్లు సమాచారం. భద్రత దళాలు ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపులు చేపడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.



# ట్రంప్‌తో వివాదం..

### స్వదేశంలో జెలెన్ స్కీకి జన నీరాజనం!

**ఉక్రెయిన్ :** రష్యా–ఉక్రెయిన్ మధ్య శాంతి కోసం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో వైట్ హౌస్ వేదికగా సాగిన చర్చల సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సాగించిన వాగ్యుద్ధం ఆయనను సొంత దేశం ప్రజల్లో హీరోను చేసింది. ట్రంప్ తో వివాద ఘటన పరిణామాలు ఎలా ఉంటాయోగాని జెలెన్ స్కీ వ్యవహరించిన తీరును ఉక్రెయిన్ ప్రజలు ప్రశంసిస్తున్నారు.వైట్ హౌస్ తో యుద్ధం చేశారంటూ జెలెన్ స్కీని సోషల్ మీడియా వేదికగా పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్ సహా పలు యూరోపియన్ దేశాలు కూడా జెలెన్ స్కీకే తమ మద్ధతు తెలిపాయి. వైట్ హౌస్ లో చర్చల సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్ తో రాజీ పడాలని..తాను శాంతిదూతగా ఉంటానని..లేదంటే మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందంటూ ట్రంప్ ఎంత బెదిరించే ధోరణిలో మాట్లాడినా..ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా మధ్యలో మరింత హెచ్చరిక వ్యాఖ్యలు చేసిన ఏ మాత్రం తగ్గకుండా జెలెన్ స్కీ వారికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.పుతిన్ హంతకుడని..ఘాటుగా రిప్లై ఇచ్చారు. శాంతిచర్చల చొరవకు ప్రతిఫలంగా అమెరికాకు ఉక్రెయిన్ లో ఖనిజాల తవ్వకం ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉన్నా మధ్యలోనే జెలెన్ స్కీని బయటకు వచ్చారు. ఇప్పటికే అగ్ర రాజ్యం రష్యాతో యుద్ధం చేస్తున్నప్పటికి మిత్రదేశం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి తలొగ్గని జెలెన్ స్కీ పై సొంత దేశ ప్రజలు హీరోగా చూస్తున్నారు. వైట్ హౌజ్ చర్చల వీడియోలు చూసిన వారు జెలెన్ స్కీకి తమ మద్ధతు తెలుపుతున్నారు.మరోవైపు వైట్ హౌస్ శాంతిచర్చలు విఫలమైన నేపథ్యంలో జెలెన్ స్కీ ఎక్స్ వేదికగా చేసిన ట్వీట్ వైరల్ గా మారింది. ఉక్రెయిన్ గళాన్ని వినడం..దాన్ని మర్చిపోకపోవడం చాల ముఖ్యమంటూ జెలెన్ స్కీ చేసిన ట్వీట్ చర్చనీయాంశమైంది.



# అలాంటి పచ్చబొట్లతో హెచ్ఐవీ, హెపటైటిస్ ముప్పు!

**బెంగళూరు :** పచ్చబొట్టు వేసేందుకు వినియోగిస్తున్న పచ్చతో చర్మ వ్యాధులు, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. రహదారి పక్కన శుభ్రతను పాటించకుండా వేసే పచ్చబొట్లతో హెచ్‌ఐవీ, హెపటైటిస్ తదితర వ్యాధులు సోకుతున్నట్లు గుర్తించామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు తెలిపారు. బెంగళూరులోని ఆరోగ్య సౌధలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'నాసిరకం, రసాయనాలు కలిసిన పచ్చ ద్రావణం చర్మపొరలు, నరాల్లోకి వెళ్లి పలు రోగాలకు కారణమవుతోంది. ఆరోగ్య సురక్ష, ఔషధాల నాణ్యతను నిర్ధారించే నిపుణులు ఇప్పటికే పలుచోట్ల నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. టాటూ సిరాలో కలిపే రింగర్ లాక్టేట్ ద్రావణానికి సంబంధించి 246 బ్యాచ్‌లను పరీక్షించగా, అందులో 113 నమూనాలు వినియోగానికి అర్హమైనవి కాదని గుర్తించాం. రింగర్ లాక్టేట్ను తయారు చేస్తున్న ఫార్మాస్యూటికల్స్ సంస్థపై ఇప్పటికే 9 కేసులు నమోదు కాగా, మరో 25 కేసుల నమోదుకు అనుమతించామ'ని వివరించారు. టాటూ ఇంక్‌లో కాంతివర్ధకాలు (ఇల్యూమినేట్/ మెరుపు) కలపకుండా కేంద్ర ప్రభుత్వం బీఐఎస్ ద్వారా నిబంధనలు కఠినతరం చేయాలని గుండూరావు కోరారు.



## ఏం చేయాలో రోహిత్‌కు తెలుసు

### భారత అసిస్టెంట్ కోచ్ ర్యాట్ టెన్‌దస్కతే

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ చివరి లీగ్ మ్యాచ్‌ను ఆదివారం ఆడనుంది. దుబాయ్ వేదికగా న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఇప్పటికే సెమీస్‌కు చేరిన భారత్.. ఈ మ్యాచ్‌లో గెలిస్తే అగ్రస్థానం దక్కించుకోనుంది. అయితే, టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మకు గాయమైందనే వార్తలు వచ్చాయి. కానీ, అతడు మాత్రం నెట్స్‌లో సాధన చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో హిట్‌మ్యాన్ గాయంపై భారత జట్టు అసిస్టెంట్ కోచ్ ర్యాట్ టెన్‌దస్కతే స్పందించాడు. "రోహిత్ ఫిట్‌నెస్ చాలా బాగుంది. అతడు బ్యాటింగ్ కూడా ప్రాక్టీస్ చేశాడు. ఫీల్డింగ్‌నూ సాధన చేశాడు. అవును అతడికి గాయం కావడం వాస్తవమే. కానీ, అది కొత్తది కాదు పాతదే. అతడికి దానినుంచి ఎలా బయటపడాలో తెలుసు. ఇప్పుడు ఫిట్‌నెస్ పరంగా అత్యుత్తమంగా ఉన్నాడు. ఇక తుది జట్టులో కేఎల్ రాహుల్, రిషభ్ పంత్‌ల్లో ఎవరిని ఉంచాలనేది చాలా కఠినమైన నిర్ణయం. కేఎల్ (%ఖూ ఝష్ట్రబశ్రీ%) బాగా ఆడుతున్నాడు. గతంలో అతడికి ఎక్కువగా అవకాశాలు రాలేదు. ఆరు లేదా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఎక్కువ బంతులు ఆడే అవకాశం ఉండదు. కానీ, కేఎల్ మాత్రం వచ్చిన ఛాన్స్‌ను అద్భుతంగా అందిపుచ్చుకున్నాడు. జట్టులో ఇద్దరు నాణ్యమైన వికెట్ కీపర్లు ఉండటం మంచిదే. ఎప్పుడు అవసరం వచ్చినా సత్తా చాటేందుకు రిషభ్ సిద్ధంగా ఉంటాడు" అని ర్యాన్ వెల్లడించాడు.

## భారత్‌కు న్యూజిలాండ్ స్టార్ మద్దతు




భారత్‌తో ఆదివారం న్యూజిలాండ్ తలపడనుంది. దుబాయ్‌లోనే టీమ్‌ఇండియా అన్ని మ్యాచులు ఆడటంపై పలువురు మాజీలతోపాటు దక్షిణాఫ్రికా ఆటగాడు వాన్‌డర్ అసంతృప్తి వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. అయితే, దక్షిణాఫ్రికా కోచ్ రాబ్ వాల్టర్ మాత్రం విభిన్నంగా స్పందించిన సంగతి తెలిసిందే. తాజాగా న్యూజిలాండ్ ఆటగాడు మైకెల్ బ్రేస్‌వెల్ కూడా టీమ్‌ఇండియాకు మద్దతుగా మాట్లాడాడు. "అసలు దీనిమీద ఎందుకు చర్చ జరుగుతుందో తెలియడం లేదు. ఇది ముందే నిర్ణయం తీసుకోవడం జరిగింది. వ్యక్తిగతంగా నేను కొత్త మైదానంలో ఆడేందుకు ఆసక్తి చూపిస్తా. అక్కడి పరిస్థితులను అలవాటు చేసుకొనేందుకు ప్రయత్నిస్తా. దుబాయ్‌లో పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. ఎంత త్వరగా ఆ పిచ్‌ను అర్థం చేసుకుంటే అంత మంచిది. మేం పాకిస్థాన్‌లోనూ ఆడాం. అక్కడి మ్యాచ్‌లనూ ఆస్వాదించా" అని బ్రేస్‌వెల్ వ్యాఖ్యానించాడు.

## కివీస్‌తో పోరు.. ఆ ఓటమికి భారత్ ప్రతీకారం తీర్చుకొనేనా?

ఛాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం భారత్ – న్యూజిలాండ్ మధ్య చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత జరుగుతున్న ఈ ట్రోఫీని టీమ్‌ఇండియా కైవసం చేసుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఇప్పటికే సెమీస్ చేరిన భారత్.. గ్రూప్ స్టేజ్‌లో అగ్రస్థానం సాధించాలంటే కివీస్‌ను ఓడించాలి. అంతేకాకుండా పాతికేళ్ల నాటి ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి ఇప్పుడిదొక చక్కటి అవకాశం. గతంలో ఇరు దేశాల మధ్య పోరులో ఎవరు పైచేయి సాధించారంటే? ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో న్యూజిలాండ్, భారత్ జట్లు సుమారు 25 ఏళ్ల తర్వాత ఒక దాంతో మరోటి పోటీ పడనున్నాయి. చివరిగా ఈ రెండు జట్లు కెన్యా వేదికగా జరిగిన 2000 ఛాంపియన్ ట్రోఫీ ఫైనల్‌లో పోటీ పడ్డాయి. అప్పుడు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 6 వికెట్ల నష్టానికి 264 పరుగులు చేసింది. తర్వాత ఛేదన ప్రారంభించిన న్యూజిలాండ్ మరో రెండు బంతులు మిగిలి ఉండగానే 49.4 ఓవర్లలో 265 పరుగులు చేసి, నాలుగు వికెట్ల తేడాతో ట్రోఫీని కైవసం చేసుకుంది. తిరిగి ఇన్ని సంవత్సరాల తర్వాత ఈ రెండు జట్లు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో దుబాయ్ వేదికగా గ్రూప్ స్టేజీలో పోటీ పడనున్నాయి.



### మొత్తం 118 సార్లు...

టీమ్‌ఇండియా, న్యూజిలాండ్ ఇప్పటి వరకు 118 మ్యాచుల్లో.. ముఖాముఖి తలపడ్డాయి. వీటిలో 60 మ్యాచుల్లో భారత్ విజయం సాధిస్తే... 50 మ్యాచుల్లో న్యూజిలాండ్ గెలిచింది. 7 మ్యాచుల్లో ఫలితం తేలలేదు. ఒక మ్యాచ్ మాత్రం టైగా ముగిసింది. స్వదేశంలో టీమిండియా 31 మ్యాచుల్లో, న్యూజిలాండ్ 26 మ్యాచుల్లో విజయం సాధించాయి. అదే న్యూజిలాండ్ గడ్డపై 14 మ్యాచుల్లో ఇండియా, 8 మ్యాచుల్లో కివీస్ గెలిచింది. తటస్థ వేదికల మీద జరిగిన మ్యాచుల్లో 15 భారత్ సొంతం చేసుకుంటే, 16 మ్యాచుల్లో న్యూజిలాండ్ గెలిచింది.

## భారత్ వల్లే మీకు జీతాలు

### ఇంగ్లండ్ మాజీలకు సునీల్ గావస్కర్ చురకలు



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి ఇంగ్లండ్ సెమీస్‌కు చేరుకోలేకపోయింది. ఆ అక్కసును టీమ్‌ఇండియాపై వెళ్లగక్కడం మొదలుపెట్టారు ఇంగ్లండ్ మాజీలు. భారత్ ఆడే మ్యాచులన్నీ దుబాయ్‌లోనే జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే సెమీస్‌కు చేరిన భారత్, న్యూజిలాండ్ గ్రూప్ స్టేజ్‌లో చివరి మ్యాచ్‌ను ఆదివారం ఆడనున్నాయి. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌కు జట్టును పంపేందుకు బీసీసీఐ అంగీకరించలేదు. దీంతో టీమ్‌ఇండియా మ్యాచ్‌లు దుబాయ్ వేదికగానే జరుగుతాయని టోర్నీకి ముందే ఐసీసీ స్పష్టంచేసింది. ఇంగ్లండ్ మాజీలు మాత్రం ఒకే ప్లేస్‌లో ఉంటూ మ్యాచ్‌లు ఆడటం భారత్‌కు ప్రయోజనకరంగా మారాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తప్పుబట్టాడు. ఇలాంటి కామెంట్లు చేయడం కంటే తమ సొంత జట్టు ప్రదర్శనపై దృష్టిసారిస్తే బాగుంటుందని హితవు పలికాడు. "ఇంగ్లండ్ రెండు మ్యాచుల్లో ఓడిపోవడంతో సెమీస్‌కు దూరమైంది. ఆ బాధను వేరే జట్లపై నెట్టేందుకు ప్రయత్నించడం సరికాదు. తొలుత మీ జట్టు లోపాలపై దృష్టిసారించండి. నేను చెప్పే విషయాలను అర్థం చేసుకొనే తెలివి వారికి (నాజర్ హుస్సేన్, మైక్ అథర్టన్) ఉందని అనుకుంటున్నా. ఇంగ్లండ్ ఎందుకు అర్హత సాధించలేకపోయిందనే దాని గురించి సమాలోచనలు చేయండి. అంతేకానీ, భారత జట్టుపై ఫోకస్ చేయాల్సిన అవసరం లేదు. మీ జట్టు ఆటగాళ్లు ఈ ఫలితాన్ని జీర్ణించుకోలేని మానసిక స్థితిలో ఉన్నట్లు అనిపిస్తోంది. వారిపై పెట్టుకొన్న అంచనాలను అందుకోవడంలో విఫలమైనట్లు అనిపిస్తోంది. అందుకే ఈ ఫలితాలపై విశ్లేషణ చేసుకోండి. జట్టును మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోండి. దేశం కోసం ఆడేటప్పుడు బాధ్యత కూడా చాలా ఎక్కువగా ఉంటుందని గ్రహించాలి. అంతేకానీ, 'భారత్‌కు అలాంటి అవకాశం వచ్చింది. మాకు మాత్రం రాలేదు' అని బాధపడక్కర్లేదు. దృష్టిపెట్టాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. అలాంటి యాటిట్యూడ్ మీకు అవసరం. నేను ఇంతకుముందే మీకు చెప్పాను. కానీ, మళ్లీ అలాంటి కామెంట్లే చేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌కు భారత్ అందించే సేవలు అద్భుతం. టాలెంట్‌పరంగానే కాకుండా ఆర్థికంగానూ వెన్నుదన్నుగా నిలుస్తోంది. టెలివిజన్, మీడియా హక్కుల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. వారికి దక్కుతోన్న సాలరీలు కూడా పరోక్షంగా భారత్ వల్లేనని అర్థం చేసుకోవాలి" అని గావస్కర్ వెల్లడించాడు.

## ఆ ఐసీసీ రూల్స్.. భారత స్పిన్నర్ల ఆధిపత్యానికి గండి : అశ్విన్



వన్డేల్లో ఐసీసీ తీసుకొచ్చిన నిబంధనలతో స్పిన్నర్లకు ముప్పు వాటిల్లిందని భారత మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇప్పటికైనా ఆ రూల్స్‌ను తీసేయాలని.. లేకపోతే వన్డేల మనుగడ ప్రమాదంలో పడుతుందని అశ్విన్ ఆందోళన వ్యక్తంచేశాడు. తాజాగా జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచులపైనా అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "అఫ్గానిస్థాన్, ఇంగ్లండ్ మ్యాచ్‌కు ముందు నేను వన్డే ఫార్మాట్ గురించి కాస్త ఆందోళన పడ్డా. వన్డేల భవితవ్యం ఎలా ఉంటుందోనని ఆలోచించా. ఎందుకంటే టీ20లను చూసేందుకు ప్రేక్షకులు భారీగా వస్తున్నారు. నాలుగు గంటల్లోనే ఫలితం వచ్చేయడంతో చూసేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. ఇటీవల టెస్టులకూ ప్రేక్షకాదరణ బాగుంది. అఫ్గానిస్థాన్ వంటి టీమ్‌ల దేశవాళీ క్రికెట్‌లో మార్పులు తీసుకొస్తే టెస్టులు మరింత ఆసక్తికరంగా మారతాయి" అని అశ్విన్ తెలిపాడు.

### బ్యాటర్లకు అడ్వాంటేజ్..

"2013-14 సీజన్ వరకు వన్డేల్లో కేవలం ఒక్క బంతితోనే ఇన్నింగ్స్ ఆడించారు. ఎప్పుడైతే రెండు బంతులు వాడటంతోపాటు సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లను అనుమతించారో.. అప్పటి నుంచి స్పిన్నర్ల ఆధిపత్యానికి ముప్పు వాటిల్లింది. మరీ ముఖ్యంగా భారత స్పిన్ ఆధిపత్యాన్ని నాశనం చేసేందుకే ఇలాంటి రూల్స్ తెచ్చినట్లు అనిపిస్తోందనేది నా వ్యక్తిగత అభిప్రాయం. ఆట పైనా తీవ్ర ప్రభావం పడింది. రివర్స్ స్వింగ్ కనుమరుగవుతోంది. ఇక ఫింగర్ స్పిన్నర్ల ప్రభావం కూడా తగ్గిపోతోంది" అని భారత మాజీ క్రికెటర్ వ్యాఖ్యానించాడు.

## సెమీస్‌కు సౌతాఫ్రికా..

### ఇంగ్లాండ్‌పై అలవోక విజయం



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ కేవలం 38.2 ఓవర్లలో 179 పరుగులకే ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా 29.1 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. డస్సెన్ 72 (87), క్లాసెన్ 64 (56) అర్ధ సెంచరీలు చేశారు. రికెల్టన్ 27 (25), మిల్లర్ 7(2) పరుగులు చేయగా.. స్టబ్స్ డకౌట్‌గా వెనుదిరిగాడు. జోఫ్రా ఆర్చర్ రెండు వికెట్లు, రషీద్ ఒక వికెట్ తీశారు. తాజా విజయంతో దక్షిణాఫ్రికా సెమీస్ బెర్తును ఖరారు చేసుకోగా.. ఇప్పటికే సెమీస్ నుంచి వైదొలిగిన ఇంగ్లాండ్ తన చివరి లీగ్ మ్యాచ్‌నూ ఓటమితో ముగించింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సౌతాఫ్రికా 2.1 ఓవర్‌లో తొలి వికెట్ కోల్పోయింది. జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో స్టబ్స్ డకౌట్ అయ్యాడు. ఎనిమిదో ఓవర్‌లోనూ ఆర్చర్ మరో వికెట్ (రికెల్టన్) తీశాడు. ఆ తర్వాత డస్సెన్, క్లాసెన్‌లు కలిసి జట్టును ముందుకు నడిపారు. ఇద్దరూ అర్ధ సెంచరీలు పూర్తి చేసుకున్నారు. మూడో వికెట్‌కు 127 పరుగులు జోడించారు. గెలుపు ముంగిట రషీద్ బౌలింగ్‌లో క్లాసెన్ క్యాచ్ ఔట్ అయినప్పటికీ.. సిక్స్‌తో మిల్లర్ మ్యాచ్‌ను ముగించాడు. అంతకుముందు దక్షిణాఫ్రికా బౌలర్ల దెబ్బకు 130 పరుగుల్లోపే ఏడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లాండ్‌ను కెప్టెన్ జోస్ బట్లర్ (21), జోఫ్రా ఆర్చర్ (25) కాపాడేందుకు ప్రయత్నించారు. సౌతాఫ్రికా బౌలర్లు యాన్‌సెన్ 3, ముల్డర్ 3, కేశవ్ మహరాజ్ 2, కగిసో రబాడ, ఎంగిడి ఒక్కో వికెట్ తీశారు.

## ఇంకా ప్రజల చేతుల్లో మిగిలివున్న రూ.2 వేల నోట్లు.. విలువ ఎంతంటే?




దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉపసంహరించుకుని దాదాపు 20 నెలల పైనే అయ్యింది. అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బీఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరించుకుంటున్నట్లు 2023 మే 19న ఆర్‌బీఐ ప్రకటించింది. ఆ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేల్‌పుర్, భోపాల్, భువనేశ్వర్, ఛండీగఢ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్మూ, కాన్పుర్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నాగ్‌పుర్, దిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

## ఐపీఓకు బిగ్‌బ్యాస్కెట్.. త్వరలో క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలోకి ఎంట్రీ




ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బిగ్‌బాస్కెట్ పబ్లిక్ ఇష్యూకి రావాలని యోచిస్తోంది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఈ ప్లాట్‌ఫామ్ నిత్యావసర సరకుల నుంచి యాపిల్ ఐఫోన్ల వరకు అనేక వస్తువులను నిమిషాల్లోనే డెలివరీ అందిస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను అందిపుచ్చుకొనేందుకు ప్రయత్నిస్తోంది. అందులోభాగంగానే ఐపీఓకు రావాలని చూస్తోంది. 2026 మార్చి నాటికి బిగ్‌బాస్కెట్ తన వ్యాపారాన్ని రెట్టింపు చేసే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ప్రస్తుతం 35 నగరాల్లో ఉన్న తన సేవల్ని వచ్చే ఏడాది నాటికి 70కి పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. రానున్న 18 నుంచి 24 నెలల్లో పబ్లిక్ ఇష్యూకి (%ఖూూ%) వెళ్లాలని యోచిస్తోందని కంపెనీ సీఈఓ హరిమీనన్ తెలిపారు. తాజాగా ముంబయిలో జరిగిన రిటైల్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన ఓ వార్తా సంస్థతో ఈ విషయాన్ని పంచుకున్నారు. త్వరలోనే క్విక్ ఫుడ్ డెలివరీ విభాగంలో అడుగుపెట్టనున్నట్లు తెలిపారు. అయితే ఎప్పటిలోగా ఈ సేవల్ని ప్రారంభించనున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. దేశీయ క్విక్ కామర్స్ పరిశ్రమ రెండంకెల వృద్ధిని నమోదు చేస్తోంది. స్విగ్గీ– ఇన్‌స్టామార్ట్, జొమాటో– బ్లింకిట్ వంటి సంస్థలు మహానగరాల్లో కేవలం 10 నిమిషాల్లో డెలివరీలు అందిస్తూ ఈ విభాగంలో ఉన్న డిమాండ్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాయి. అంతేకాదు మార్కెట్లో తమ వాటా పెంచుకొనేందుకు ఈ విభాగంలో పెట్టుబడుల్ని పెంచుతున్నాయి. మరోవైపు బిగ్‌బాస్కెట్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు, ఫార్మా ప్రొడక్ట్స్, ఫ్యాషన్ విభాగంలో తన వ్యాపారాన్ని విస్తరిస్తోంది. క్విక్‌ఫుడ్ డెలివరీ విభాగం కూడా ఊపందుకుంటోంది.




## మెటా నుంచి ఏఐ యాప్..

### తాము సోషల్ మీడియాలోకి వస్తామన్న ఆల్టమన్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఓపెన్‌ఏఐ సంస్థ దూసుకెళ్తోంది. చాట్‌జీపీటీ చాట్‌బాట్ సేవలతో సంచలనాలు సృష్టిస్తోంది. ఈ విభాగంలో పోటీ ఇస్తున్న మెటా కూడా తన సేవల్ని మరింత మెరుగుపరచాలని చూస్తోంది. ఇందు కోసం ప్రత్యేకంగా మెటా ఏఐ యాప్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోందన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అలాగైతే తామూ ఓ సోషల్‌మీడియా యాప్‌ను తీసుకొస్తామంటూ ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఓపెన్‌ఏఐ, మైక్రోసాఫ్ట్‌లానే.. మెటా కూడా ఏఐ చాట్‌బాట్ ప్రీమియం వెర్షన్‌ను తీసుకురావాలని యోచిస్తున్నట్లు సీఎన్‌బీసీ తన నివేదికలో వెల్లడించింది. రెండో త్రైమాసికంలో ప్రత్యేక యాప్ విడుదల చేయాలనుకుంటోందని పేర్కొంది. దీనిపై ఆల్ట్‌మన్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ఫేస్‌బుక్ ఏఐ యాప్‌ను తీసుకురావాలని చూస్తుంటే మేం కూడా సోషల్‌మీడియా యాప్‌ను తీసుకొస్తాం. అప్పుడు ఫన్నీగా ఉంటుంది" అని ఆల్టమ్‌మన్ పేర్కొన్నారు. అయితే ప్రత్యేక యాప్ విషయంపై మెటా నుంచి మాత్రం ఎలాంటి అధికారిక స్పందన లేదు. 2023లోనే మెటా ఏఐ సేవల్ని లాంచ్ చేసింది. ఇది ప్రశ్నలకు సమాధానం ఇవ్వడమే కాకుండా, ఇమేజ్ జెనరేషన్ సదుపాయాల్ని అందిస్తోంది. ఏఐ సేవల్ని మరింతమందికి చేరువ చేయడం కోసం తన ప్లాట్‌ఫామ్‌లైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, మెసెంజర్ సెర్చ్ బార్‌లలో ఈ కృత్రిమ మేధ సేవల్ని జోడించింది. మరోవైపు ఈ విభాగంలో సేవలు అందిస్తున్న ఓపెన్‌ఏఐ, గూగుల్ సంస్థలకు గట్టి పోటీ ఇవ్వాలని కంపెనీ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ చూస్తున్నారు. అందులోభాగంగా ఏఐ మౌలిక సదుపాయాల కోసం ఈ ఏడాది 65 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని చూస్తున్నారు. మరోవైపు మెటా రియాలిటీ ల్యాబ్స్ కింద ఏఐ ఆధారిత హ్యూమనాయిడ్ రోబోలపైనా పనిస్తోంది.

## అర్ధరాత్రి 2 గంటల వరకు మెయిల్స్‌కు రిప్లై

### తండ్రి గురించి ఆసక్తికర విషయం చెప్పిన ఆకాశ్



నాన్న పనితీరు తనకెంతో స్ఫూర్తినిస్తుందని ముకేశ్ అంబానీ తనయుడు, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ ఛైర్మన్ ఆకాశ్ అంబానీ వెల్లడించారు. ఈసందర్భంగా ఓ ఆసక్తికర విషయం వెల్లడించారు. "ఇప్పటికీ తనకొచ్చిన ప్రతీ మెయిల్‌కు సమాధానమిస్తారు. అందుకోసం అర్ధరాత్రి రెండు గంటల వరకు మేల్కొని ఉంటారు. నాలుగు దశాబ్దాలకు పైగా రిలయన్స్ అభివృద్ధి కోసం ఆయన పనిచేస్తూనే ఉన్నారు. ఇది 45వ ఏడాది. ఆ పనితీరే నాకు అత్యంత స్ఫూర్తినిస్తోంది" అని ముంబయి టెక్ వీక్ ఈవెంట్‌లో తన తండ్రి గురించి వెల్లడించారు. "అమ్మ కూడా అంతే. తనకు, నాకు క్రికెట్ అంటే ఇష్టం. టీవీలో మ్యాచ్‌లు చూస్తుంటాం. కానీ తను చాలా చిన్నచిన్న విషయాలు కూడా గమనిస్తుంది. అవి నాకు ఆశ్చర్యమేస్తుంటాయి. అన్నింటికీ మించి ఇద్దరిలోని అంకితభావం మిక్కిలి స్ఫూర్తి కలిగిస్తుంటుంది" అని అన్నారు. కుటుంబమే తనకు వర్క్–లైఫ్ బ్యాలెన్స్ గురించి నేర్పిందన్నారు. జీవితంలో పని, కుటుంబం తనకు అతిపెద్ద ప్రాధాన్యతలని, ప్రతిఒక్కరూ తమ ప్రాధాన్యాలను తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఒక ఉద్యోగి ఆఫీసులో పనిచేసే గంటల సంఖ్యను చూడనని, రోజువారీ పని నాణ్యతే తనకు ముఖ్యమని చెప్పారు.

### ఈశా, శ్లోక గురించి ఏమన్నారంటే..?

"ఈశా, నేను కవలలం. అందుకే మా ఇద్దరి మధ్య క్లోజ్‌నెస్ ఎక్కువ. కుటుంబ విలువలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తాం. నాకు ఇద్దరు పిల్లలు. వారితో గడిపేందుకు నా మనసు వెనక్కి లాగుతుంటుంది. శ్లోక భార్యగా రావడం నా అదృష్టం. ఆమె నన్ను ఎంతగానో అర్థం చేసుకుంటుంది" అని చెప్పారు. ఇదిలాఉంటే.. గత ఏడాది అంబానీ ఇంట వరుస వేడుకలు జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు వ్యాపార కార్యకలాపాలకు తాత్కాలిక విరామం ఇచ్చి, కుటుంబ సభ్యులంతా సందడి చేశారు. టెక్ వీక్ ఈవెంట్‌లో ఆకాశ్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధపై ముందుకు వెళ్లేందుకు 1000 మంది డేటా సైంటిస్ట్‌లు, రీసెర్చర్‌లు, ఇంజినీర్‌లతో కూడిన బృందాన్ని కంపెనీ ఏర్పాటు చేసిందన్నారు. దేశ ఏఐ ప్రయాణంలో భాగమయ్యేందుకు జామ్‌నగర్‌లో 1 గిగావాట్ సామర్థ్యం కలిగిన డేటా కేంద్రాన్ని నెలకొల్పుతున్నట్లు తెలిపారు. గ్రాఫిక్ ప్రాసెసింగ్ యూనిట్ల (జీపీయూ)ను అందించేందుకు కంపెనీ యోచిస్తోందన్నారు. త్వరలో క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్ తీసుకొస్తామన్నారు. రాబోయే త్రైమాసికాల్లో జియో బ్రెయిన్ పేరుతో ఏఐ సూట్‌ను ఆవిష్కరించనున్నట్లు ఆకాశ్ అంబానీ తెలిపారు.





## ప్రత్యేక పాత్రలతో అలరిస్తున్న సుప్రీత

సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్‌ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. సురేఖావాణి కూతురు సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమా చేస్తుంది. మొనీమధ్యే అమర్ దీప్ హీరో గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇక తాజాగా సురేఖావాణి సుప్రీత వెకేషన్స్ కు వెళ్లారు. అక్కడి నుంచి గ్లామరస్ ఫొటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. సురేఖ వాణి, సుప్రీత ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. సుప్రీతా అందాలకు కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. తాజాగా సుప్రీతా షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. తన అందాలతో కుర్రాళ్ళ మతిపోగొట్టింది ఈ చిన్నది. పింక్ కలర్ డ్రస్‌లో ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ క్యూట్ ఫొటోలకు నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



## ఎవరికీ నా సమస్యను చెప్పాలనుకోలేదు: దీపికా

ఒకప్పుడు తమకు ఎలాంటి వ్యక్తిగత సమస్యలున్నా, ఆరోగ్య సమస్యలున్నా సెలబ్రిటీలు బయటపెట్టే వారు కాదు. కానీ సోషల్ మీడియా వచ్చాక ప్రతీ ఒక్కరూ ఎంతో ఓపెన్ గా ఉంటూ ప్రతీదీ షేర్ చేసుకుంటున్నారు. తమ ఇబ్బందుల గురించి, తమ సమస్యల గురించి అందరితో షేర్ చేసుకుంటూ మానసిక ప్రశాంతత పొందుతున్నారు.

తాను ఒకానొక టైమ్ లో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైనట్టు బాలీవుడ్ నటి దీపికి పదుకొణె బయటపెట్టింది. 2014లో కెరీర్లో పీక్స్ లో ఉన్నప్పుడే తాను ఈ ఇబ్బంది పడినట్టు దీపక తెలిపింది. ఆ టైమ్ లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న తనకు ఓ రోజు బాగా అలసటగా అనిపించి కళ్లు తిరిగి పడిపోయినట్టు చెప్పిన దీపికా మొదట్లో వర్క్‌స్ట్రెస్ వల్ల అలా అవుతుందనుకుందట. కానీ స్కానింగ్ చేయించుకున్న తర్వాత తన సిట్యుయేషన్ అందరిలా లేదని అర్థమైందని, ఆ టైమ్ లో తనకేదో అయిపోతున్నట్టు భయపడేదాన్నని, అనవసరమైన విషయాలకు కూడా విపరీతంగా ఏడ్చేదానన్ని చెప్తోంది. ఆఖరికి తన తల్లి సూచన మేరకు థెరపిస్ట్ ను కలిసి తాను మానసిక ఒత్తిడికి లోనైన విషయాన్ని తెలుసుకున్నట్టు దీపిక వెల్లడించింది. అయితే ఆ విషయాన్ని ఎవరికీ చెప్పకుండా కావాలనే సీక్రెట్ గా ఉంచాలనుకున్నట్టు దీపిక చెప్పింది. అందుకే ట్రీట్‌మెంట్ గురించి కూడా ఎవరికీ తెలియదని, ఆ సమస్య నుంచి బయటపడుతున్న టైమ్ లోనే తాను మెంటల్ హెల్త్ గురించి అందరికీ చెప్పి, తనకు వచ్చిన ప్రాబ్లమ్ ను అందరితో షేర్ చేసుకున్నట్టు దీపికా చెప్తోంది.

## వరుస ఛాన్స్‌లతో కావ్యథాపర్ బిజీ

టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్‌లు అందుకుంది. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది. క ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫొటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com